నేటి దినపత్రిక
సూర్య ఆదివారం
www.suryaa.com
23 జులై 2017

ప్రత్యక్ష దైవాలకు ప్రణమామ్యహం!





లోపలి పేజీల్లో..

5వ పేజీలో






7వ పేజీలో అపరంజి



...లో



చైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు

సార్..ఆంధ్రప్రదేశ్‌లో పాదయాత్రల సీజన్ ప్రారంభమైనట్లుంది?

ఎన్నికలకు ఒక ఏడాది ముందు ప్రజల మెప్పుకోసం రాజకీయ పార్టీలు ఇలాంటి కార్యక్రమాలు చేయడం కొత్తేమి కాదు. కాకపోతే సీన్ కాస్త ముందుకు జరిగింది. మరో రెండు సంవత్సరాలు ఉండగానే ఏపీలో ఓట్లకోసం పార్టీలు పాట్లు పడుతున్నాయి. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, దాన్ని క్యాష్ చేసుకోవాలనే ఉద్దేశ్యంతో వైసీపీ పాదయాత్రకు సిద్ధమవుతోంది. అదే సమయంలో తమ ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు చెప్పేందుకు టీడీపీ పాదయాత్రలు ప్రారంభించింది. దీని పాదయాత్రల సీజన్ అనడం కన్నా, ఎన్నికల సీజన్ అంటే బెటర్. నేను ముందే చెపినట్లు ఎన్నికలు రెండేళ్లు ఉన్నాయనగానే సీజన్ ప్రారంభమైందన్న మాట.

సార్..సినీ జగత్తుకు మత్తు మకిలీ అంటుకోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి?

చిత్ర పరిశ్రమలోని వారు అందరిలాగే మనుషులే కదా. కాకపోతే సెలబ్రిటీలు సమాజానికి ఆదర్శంగా ఉండాలి. అది వారు తమకు తాము నిర్దేశించుకోవాల్సిన హద్దు. కాని యంగ్‌తరంగ్ సినీ పరిశ్రమను ఏలుతోంది. డబ్బు కొరత ఉండదు. అందుకే ఇలాంటి మరకలు అంటుకుంటున్నాయి.మాదక ద్రవ్యాలు వాడారనే ఆరోపణలపై ఎక్సైజ్ అధికారులు తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన 11 మందికి నోటీసులు జారీ చేయడం ఆందోళన కల్గించే విషయం. నోటీసులు అందుకున్న వారిలో ముగ్గురు యువ హీరోలు, నలుగురు దర్శకులతోపాటు సినీ రంగానికే చెందిన మరో నలుగురు నోటీసులు అందుకున్నవారిలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇది విచార కరం. ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే, అదే సినీ పరిశ్రమకు చెందిన పెద్దలు ఈ విషయమై చాలా బాగా స్పందించారు.వారిని మాత్రం అభినందించాల్సిందే.

సార్..ఖమ్మంలో సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని డిగ్రీ విద్యార్థి ఆత్మహత్యం చేసుకున్నాడు.కామంట్ ప్లీజ్!

ప్రైవేటు కళాశాలల దాష్టీకాలకు ఇది పరాకాష్ట. బడుగు బలహీన వర్గాల విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా పడుతున్న ఆర్థిక ఇక్కట్లకు ఇది నిదర్శనం. ఈ విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా స్పందించాల్సిన అవసరం ఉంది. లేదంటే ముందు ముందు ప్రైవేటు కళాశాలల ఆగడాలకు అడ్డూఅదుపూ ఉండదు.

డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. కళాశాల సిబ్బంది ధ్రువపత్రాలు ఇవ్వడం లేదని మనస్తాపంతో విద్యార్థి ఆత్మ హత్య చేసుకున్నట్లు సమాచారం. తన మృఎతికి కళాశాఖ సిబ్బందియే కారణమని విద్యార్థి లక్ష్మణ్ లేఖలో పేర్కొన్నాడు. ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లక్ష్మన్ డిగ్రీ పూర్తి చేశాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు కళాశాల సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు.

సార్. సీజేరియన్లలో ప్రపంచంలోనే తెలంగాణ టాపట.. కామెంట్ ప్లీజ్!

చాలా బాధాకరం..ఆందోళన కల్గించే విషయం. ప్రత్యేక రోజులని, ముహూర్తాలని ఈ మధ్య ఆపరేషన్ చేయించుకుని బిడ్డల్ని కనే సంస్కృతి పెరిగిపోతోంది. చావు పుట్టుకలు దైవాదీనాలు. తిధి, వార,నక్షత్రాలు చూసి జరిగేవి కావు. కాని పుట్టుకకు ముహూర్తం చూస్తున్నారు. భవిష్యత్తులో చావులకు కూడా చూస్తారేమో.. కలికాలం .. ఇది మంచిది కాదు. ఈ విషయంలో ప్రభుత్వాలు దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైందను కుంటున్నా.

అమర్ నాథ్ యాత్రలో విషాదం. సార్.. దేవుని దగ్గరకు వెళ్తుంటే ఇలా జరిగితే దేవుని మీద నమ్మకం పోదంటారా?

దేవుని మీద నమ్మకం పోదు. చావు పుట్టుకలు దైవ నిర్ణయాలు. ఎలా రాసి పెట్టి ఉంటే అలా జరుగుద్ది. అయినా ప్రమాదాలు జరగడం అనేది మానవ తప్పిదం.. దానికి దేవున్ని నింధించడం దేనికి. జమ్ముకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహెల్గాంలో యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సు లోయలో పడి, కొందరు దుర్మరణం చెందగా, 35 మందికి పైగా గాయాల పాలయ్యారు. ప్రమాదానికి కారణాలు విచారణలో తేలుతాయి. అయినా గాలిలో దీపం పెట్టి దేవుడా అంటే ఎలా?

సార్..గోరక్షణ పేరుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోరాదంటున్నారు ప్రధాని మోదీ. కామెంట్ ప్లీజ్!

నిజమే కదా. గోవధ నిషేధించ బడింది . కాబట్టి, గోవులను విధించే వారని చట్టానికి పట్టించాలి కాని, వారిని గోరపేరుతో శిక్షిస్తామంటే నేరం కదా. గోరక్షణ పేరుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దన్న ప్రధాని మరో మాట అన్నారు. గోసంరక్షణకు మతం, రాజకీయ రంగు పులమద్దని, ఆ విధంగా చేయడం దేశానికి మంచిది కాదని అన్నారు. ప్రధాని అన్నమాటల్లో నిజం ఉంది. అందుకే గోసంరక్షణ పేరిట చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. చట్టాన్ని మనం చేతుల్లోకి తీసుకోవడం తప్పు.

సార్..బతికున్న మనుషులకు విగ్రహాలు ఏర్పాటు చేయడం ఏంటి ?

తమిళ హీరో అజిత్ కు అభిమానులు విగ్రహం ఏర్పాటు చేసే విషయమేకదా మీరు అడిగేది.. తమిళనాడులో వ్యక్తి పూజ ఎక్కువ. అది అప్పుడప్పుడు శృతి మించుతుంది. అంతే ఇక్కడో విషయం గమనించాలి. హీరోలు విజయ్ కాంత్, విజయ్ లకు వారి అభిమానులు గతంలో విగ్రహాలు ఏర్పాటు చేశారు. తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ తర్వాత ఆ రేంజ్ ఫాలోయింగ్ ఉన్న అజిత్ కు ఆయన అభిమానులు ఓ విగ్రహం కట్టిస్తున్నారట. అభిమానులు తలుచుకేంటే ఏదైనా చేస్తారు.

మెయిల్ అడ్రస్
SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

సెటైర్

ఈ దూకుడు

మార్నింగ్ వాక్ కు వెళ్లొస్తుంటే.. టీ కొట్టు దగ్గర చిన్ననాటి స్నేహితుడు కలిశాడు..చాలా రోజుల తర్వాత కలవడంతో ..క్షేమ సమాచారాలు, చిన్ననాటి స్మృతులు నెమరేసుకున్నాము. పిల్లులు, వారి చదువులు గురించి చెప్పుకున్నాం. ఆ తర్వాత మా ఉద్యోగాల దగ్గరకు వచ్చింది చర్చ. ఏంటి ఉద్యోగం ఎలా ఉంది అని అడిగాడు. బాగానే ఉంది. ఇష్టమైన జాబ్ కదా కష్టమైనా ఇష్టంగానే ఉంటుందని చెప్పా. అతను జర్నలిస్టు. మరి మీ జాబ్ సంగతేంటి అని అడిగా..శరా మామూలే అన్నాడు. ఇలా మాట్లాడుకుంటుండగానే మా మాటలు రాష్ట్రాన్ని కుదిపేస్తున్న డ్రగ్స్ మీదికి మళ్లాయి. అవును నువ్వు జర్నలిస్టువు కదా ..డ్రగ్స్ కేసు విషయంలో ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తున్నట్లుంది... సీఎం కేసీఆర్ చాలా సీరియస్ గా ఉన్నట్లుంది.. అన్నాడు. అంతటితో ఆగకుండా డ్రగ్స్, కల్తీలు, ఇతర సామాజిక రుగ్మతలకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి... డ్రగ్స్, కల్తీలను అరికట్టే విషయంలో సంబంధిత పోలీస్, ఎక్సైజ్, ఇతర శాఖల అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాడట నిజమేనా? అని అడిగాడు..నిజమే.. సీఎం కేసీఆర్ డ్రగ్స్, కల్తీ అంశంపైసమీక్ష నిర్వహించారు... ప్రభుత్వం ఈ విషయంలో అధికారులకు కావాల్సిన అధికారాలు, స్వేచ్ఛ ఇస్తున్నట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. వాటి ప్రకారం ... ప్రభుత్వ ఉద్దేశ్యం చాలా స్పష్టం.

తెలంగాణ రాష్ట్రంలో కల్తీలు, డ్రగ్స్ దందా ఉండొద్దు. చట్ట వ్యతిరేక చర్యలకు ఈ రాష్ట్రంలో చోటు ఉండకూడదు. ఈ విషయంలో నిందుతులు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టొద్దు. ఎంతటి ప్రముఖుడైనా వదలొద్దు. రాజకీయ నాయకులున్నా సరే కేసు పెట్టండి. టిఆర్ఎస్ వారి పాత్ర ఉన్నా సరే, వారిపై కేసులు పెట్టి జైలుకు పంపండి. కేబినెట్ మంత్రి ఉన్నా కేసు పెట్టండి. ప్రభుత్వానికి ఎవరినీ కాపాడాల్సిన అవసరం లేదు. అక్రమార్కుల ఆటకట్టించే విషయంలో అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఉంది. మీకున్న అనుభవం, అధికారం ఉపయోగించి తెలంగాణ రాష్ట్రంలో ఈ అక్రమ దందాలను అరికట్టండి అని ముఖ్యమంత్రి అధికారులకు, పోలీసులకు మార్గనిర్దేశం చేశారన్నది ఆ వార్తల సారాంశం. కాని అందులో చిత్తశుద్ధిఎంత అనేదే అనుమానం అన్నాడు. నాకు ఏమి అర్థం కాలేదు. అతనే మళ్లీ చెప్పుకొచ్చాడు.. ఈ కేసును దూకుడుగా టాకిల్ చేసిన ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ అకున్ సభర్వాల్ ..సెలవు మీద వెళ్తున్నారు అనే వార్తలు గుప్పు మనేసరికి అటు ప్రతిపక్షాల ఆరోపణలు చట్టుమట్టాయి. ఇటు ప్రజల్లో అనుమానాలు రేకెత్తాయి. కేసును నీరు గార్చి డ్రగ్స్ దందాలోని పెద్దలను కాపాడేందుకే సబర్వాల్ సెలవుపై వెళ్తున్నారనే వార్త పత్రికల్లో గుప్పుమన్నాయి. అది దృష్టిలో ఉంచుకుని , ప్రభుత్వం అక్రమార్కుల కొమ్ముకాయదని చెప్పే ఉద్దేశ్యంతో సీఎం అంత సీరియస్‌గా చెప్పాడని నా అనుమానం అన్నాడు. దందాలో టీఆర్ఎస్ లీడర్లున్నా, కేబినెట్ మంత్రులు ఉన్నా కేసులు పెట్టి జైల్లో పెట్టమని కేసీఆర్ అంత గట్టిగాచెబితే కూడా అనుమానం అంటావు. మీ జర్నలిస్టులంతా ఇంతే. మీకు ప్రతిదీ అనుమానమే అన్నాను నేను.అందుకు మావాడు ముసి ముసి నవ్వులు నవ్వాడు. రాజకీయ నాయకులు ఏది చెప్పినా అందులోని అంతరార్థం వెతకడం మాబాధ్య అన్నాడు. ఎందుకంటే .. గతంలో ఎన్నో కేసులు చూశాం. నిందితులకు శిక్ష పడడం ఖాయం అనుకన్నాం. కాని రోజులు మారేవరకు కేసుల విచారణలో సీరియస్ నెస్ తగ్గిపోయిన సంఘటనలు కోకొల్లలు అన్నాడు.. అంతెందుకు.. ఇటీవలి కాలంలోనే రాష్ట్రాన్ని ఓ

కేబినెట్ మంత్రి ఉన్నా కేసు పెట్టండి. ప్రభుత్వానికి ఎవరినీ కాపాడాల్సిన అవసరం లేదు. అక్రమార్కుల ఆటకట్టించే విషయంలో అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఉంది. మీకున్న అనుభవం, అధికారం ఉపయోగించి తెలంగాణ రాష్ట్రంలో ఈ అక్రమ దందాలను అరికట్టండి అని ముఖ్యమంత్రి అధికారులకు, పోలీసులకు మార్గనిర్దేశం చేశారన్నది ఆ వార్తల సారాంశం. కాని అందులో చిత్తశుద్ధిఎంత అనేదే అనుమానం అన్నాడు.

కుదుపు కుదిపిన గ్యాంగ్‌స్టర్ నయీమ్ కేసు ఏమైంది. నయీం డైరీ దొరికింది. అందులో పెద్దోళ్ల గోత్రాలు ఉన్నాయి. అంటూ వార్తలు వచ్చాయి. బడాబడా రాజ కీయ నాయకులకు నయీంతో సంబంధాలు ఉన్నాయన్న వార్తలువచ్చాయి. అప్పుడూ తెలంగాణ ప్రభుత్వం ఏం చెప్పింది. నయీం కేసుతో సంబంధం ఉన్నవాళ్లు ఎంతటి వారైనా విడిచి పెట్టొద్దనేకదా? ఆ కేసులో టీఆర్ఎస్‌లో ఉన్న ఓ ప్రజాప్రతినిధిని అదుగో అరెస్టు చేస్తారు. ఇదిగో అరెస్టు చేస్తారని వార్తలు రాలేదా? నయీం కేసులో ఒక్క రాజకీయ ప్రముఖుడైనా అరెస్ట్ అయ్యాడా ? పోనీ ఇంతవరకు నయీం డైరీని బహిర్గతం చేశారా..? లేదే.ప్రస్తుతం నయీం కేసు గురించి ప్రభుత్వం ఎందుకు మాట్లాడడం లేదు.ప్రతిపక్షాలు ఎందుకు నోరు విప్పడం లేదు.? నయీం కేసులాగే ఇదీ అంతే అన్నాడు మావాడు. జర్నలిస్టు కదా తేదీలతో సహా ఆకేసుకు సంబంధించిన విషయాలు ఏకరువు పెట్టారు. తన అభిప్రాయం చెప్పాక, ఇక ఉంటా..నాకు టైం అయింది అంటూ వాడు వెళ్లిపోయాడు. నేను ఇంటిదారి పట్టాను. డ్రగ్స్ కేసు గురించి ఆలోచిస్తూ. ఆలోచించిన కొద్ది అతని అనుమానంలో నిజం ఉందనిపించింది. నయీం కేసులో డైరీ ఆధారంగా దోషులకు శిక్షలు పడతాయి అనుకున్నాం. అప్పుడు ప్రభుత్వం పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం అంది. ప్రస్తుతం డ్రగ్స్ దందా విషయంలోను ప్రభుత్వం నయీం కేసు కంటే సీరియస్ గానే స్పందించింది. ఆకేసులో డైరీ దొరికితే ఈ కేసులో కెల్విన్ సెల్ ఫోన్ డాటా ఆధారం. అప్పుడు నయీంతో సంబంధం ఉన్నట్లు పెద్దపెద్దోళ్ల పేర్లు మీడియాలో వినిపించాయి. డ్రగ్స్ దందా విషయంలోనూ సినీ ప్రముఖులు పేర్లు వినిపిస్తున్నాయి. ఓ రాజకీయ ప్రముఖుని వారసుని పేరు వినిపిస్తుంది. కేసుతో సంబంధం ఉన్నవారు ఎంతటి వారైనా వదిలేది లేదని అధికారులు అంటుంటే.. వదలొద్దు..మీకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం అంటోంది సర్కార్.. అంతెందుకు చెరువులు కబ్జాచేసి అక్రమ కట్టడాలు నిర్మించిన అంశంలో.. ఓ సినీ ప్రముఖుని కన్వెన్షన్ కూల్చివేత విషయంలోనూ ప్రభుత్వం, అధికారులు ఇంతే దూకుడుగా వ్యవహరించారు. అదీ రోజులు గడిచే కొద్ది మూలన పడిపోయింది. జనం మర్చిపోయారు. నయీం కేసు అంతే.. ఇప్పుడు డ్రగ్స్ దందా.. ఇప్పుడు ప్రభుత్వం, అధికారులు ఇంకా దూకుడుగా ఉన్నారు. మరి గతం కేసుల మాదిరిగా ఈ దూకు డు మూడు నాళ్ల ముచ్చటేనా? లేక చిత్తశుద్ధి నిరూపించుకుంటారా? ఏమో? కాలమే సమాదానం చెప్పాలి. అంటూ ఆలోచిస్తూనే ఇంట్లోకి వచ్చా. ఏంటండి ఏంటి ఆ పరద్యాన్నం అంటూ మా ఆవిడ మాటలతో ఈ లోకంలోకి వచ్చా.

శిశువు హాయిగా నిద్రించే ఉయ్యాల, మృతుడు శాశ్వతంగా నిద్రించే సమాధి, ఈ రెంటిపైనా మెరిసే తార మానవుడి ఆశ. -అరవింద యోగి

నవకవిత్వం హరిత 'హారం'..!

ఏండ్ల తరబడి ఎర్రటెండలకు
సెమటలు గక్కిన మెయి..
నాగలికర్రు దాకిన గోదలెక్క
తరునీడ కోసం తండ్లాడింది.
దారి పక్కన ఓ సెట్టు లేక..
మెత్తకాళ్ళు వద్ద ఎద్దు తీర్గ
ఎతనెల్లవోస్కుంట యిల్లు సేరేది.

ఏ యేటికాయేడు భానుని భ్రాతలా
నిప్పులు గక్కిన ఆ తొవ్వలు
'హరితహారం' గొడుగేసుకొని నేడు
అతిథి అభ్యాగత బాటసారులకు
సల్లసల్లటి నీడలు కాస్తున్నవి.

ఎప్పుడో తోవనొంటరిని చేసి వెళ్ళిన
ఆ చెట్లు స్వల్పకాలములోనే..
వామనుడు త్రివిక్రముడైనట్లు
నీడలతో కువకువలాడుతున్నవి.
వచ్చిపోయెటోళ్ళకు సరిగమల..
సమీరాలై స్వాగతం పల్కుతున్నవి.

తల్లి తెలగాణ మాగాణమిప్పుడు..
సిక్కటి సిలుకపచ్చ పోతసీరను కట్టి
'హరితహారం' జీవనాహార్యమై
ఆకుపచ్చటి అవనికి మంత్రసానై
సాగుతున్నది పథాన మరకతమమై.

–అశోక్ అవారి,
9000576581.

రన్నింగ్ వాయిస్



కవర్ స్టోరీ బాగుంది

జనం కోసం జస్టిస్.. అనే శీర్షికతో ఇచ్చిన కవర్ స్టోరీ బాగుంది. న్యాయవ్యవస్థ తీరుతెన్నులు, పెండింగ్ కేసులు వివరాలు,. అందుకు కారణాలు చాలా చక్కగా వివరించారు. మీరన్నట్లు ప్రజలకు సత్వర న్యాయం అందినప్పుడే వ్యవస్థ మీద నమ్మకం పెరుగుతుంది.

.......శ్రీకాంత్, హైదరాబాద్

సెటైర్ బాగుంటుంది

సండే స్పెషల్‌లో ఇస్తున్న సెటైర్ బాగుంటుంది. ఈ వారం ఇచ్చిన ఆర్భాటాలు కాదు ఆచరణ కావా లి..అనే అంశం చాలా బాగుంది. సమాజం పట్ల ప్రజల బాధ్యతను గుర్తుచేసింది.

రాములు, హైదరాబాద్.

మీకు తెలుసా..

మీకు తెలుసా అంటు కొత్త శీర్షికలో మీరు ఇచ్చిన ఇజ్రాయిల్ స్టోరీ చాలా బాగుంది. . మనము కాశీని ఎంత పవిత్రంగా చూస్తామో, ఇజ్రాయెల్ వారు మన దేశాన్ని అంత పవిత్రంగా చూస్తారన్న సమాచారం అందించినందుకు థ్యాంక్స్..

..శ్రీజిత్, షాద్‌నగర్

ఫేస్ బుక్ గురించి చక్కగా చెప్పారు

పేస్ బుక్కైన ప్రేమ..కథ చాలా బాగుంది. ప్రస్తుతం సోషల్ మీడియా ముఖ్యంగా ముఖ పుస్తకంలో జరుగుతున్న తంతును చక్కగా వివరించారు. ముక్కు ముఖం తెలియని వారితో ప్రేమలు, స్నేహాలు చేస్తే ఏమవుతుందో చెప్పి కళ్లు తెరిపించారు. మంచి కథ అందించిన మీకు దన్యావాదాలు

....శ్రవణ్ కుమార్, మెదక్

బుడతడు బాగున్నాడు

బుడతడు పేజీ బాగుంటుంది. చిన్నపిల్లలకు మంచి సమాచారం అందిస్తున్నారు. చిన్నారులకు ఇష్టమైన రంగులు వేయడం, దారిని, తేడాలు గుర్తించడం లాంటివి ఇచ్చి వారి మేథస్సుకు పదును పెడుతున్నందుకు థ్యాంక్స్..

....రమేష్, ఇబ్రహీంపట్నం.

చిన్నారులకోసం..

చిన్నారుల కోసం..అంటూ ఇష్టమున్న రంగంలో విజయం.. సాధించ వచ్చని చెప్పే కథ చాలా బాగుంది. రచయిత్రి చెప్పింది అక్షరాల నిజం. పిల్లలను ఫలానా చదువమనో, ఫలా కోర్సు చేయమనో కాకుండా, వారి ఇష్టాయిష్టాలను గమనించి ప్రోత్సహించాలని చాలా చక్కగా చెప్పారు.

.దర్మారావు, రామారం.

'కూని'రాగాలు

రేఖ అతిక్రమిస్తే నీపై అజమాయిషీ లేనట్టే..!
లేఖ వ్యతిరేకిస్తే నీవు అసంతృప్తితో ఉన్నట్టే..!!

శాపాలు ఫలితాన్నిస్తే మనుగడ కరువౌతుంది..!
కోపాలు పెచ్చరిల్లితే విభేదాలు దగ్గరవుతాయి..!!

కారణాలు తెలిపితే కనికరం చూపించాలి..!
కిరణాలు సోకితే రోగాలు దూరమవ్వాలి..!!

అవినీతి రూపాన్ని అంచనా వేయలేమా..!
అభివృద్ధి నిరోధకాల్ని తూర్పారబట్టలేమా..!!

మంచికోసం మనుగడ మసకబారవచ్చు..!
మనిషికోసం మనసును శ్రుతిచేయవచ్చు..!!

- కూనిరెడ్డి శ్రీనివాస్

ఫన్ చ్ నారు







ఇలా చేస్తే ఫోన్లో ఫొటోలు సూపర్‌గా వస్తాయి...



ఫోటోలు తీసిన వెంటనే సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసే రోజులివి. మీరు కొంచెం మనసు పెడితే మీరు తీసే ఫోటోలు ఓజ్ఞాపకంలా మిగిలిపోతాయి. దానికి కొన్ని చిట్కాలు.

స్మార్ట్ ఫోన్ సమాచార అవసరాలకే అన్న దశ ఎప్పుడో దాటిపోయింది. సమస్త ప్రపంచమూ స్మార్ట్ ఫోన్ కు దాసో హమైందన్న స్థాయికి వచ్చేసింది. ఎన్నో మధుర ఘట్టాలను, అందమైన దృశ్యాలను బంధించి చిరస్మరణీయంగా ఉంచడంలో స్మార్ట్ ఫోన్ కెమెరా ప్రధాన పాత్ర పోషిస్తోంది. మీ స్మార్ట్ ఫోన్‌లో ఇమిడిపోయిన కెమెరాను ఎంత సమర్థవంతంగా వినియోగించుకోవచ్చు...? ఫొటోలను అందంగా ఎలా చిత్రీకరించవచ్చో తెలుసుకుందాం.

షేక్ కావద్దు... ఫొటోలు తీస్తున్న సమయంలో ఫోన్ షేక్ అవకుండా ఉండాలి. అప్పుడే ఇమేజ్ క్లారిటీ బాగుంటుంది. కెమెరాను ఒక చేత్తో పట్టుకుని స్క్రీన్ పై ట్యాప్ చేస్తే ఫొటో వచ్చేస్తుంది. అయితే, స్క్రీన్ బదులు బటన్ ను ఉపయోగించడం వల్ల షేక్ అవకుండా చూడడం ఈజీ. స్క్రీన్ పై సెలక్షన్ కోసం చేయిని కదిలించడం వల్ల షేక్ కావచ్చు. దీనికి బదులు ఫోన్ ను రెండు చేతులతో ల్యాండ్ స్కేప్ (అడ్డంగా) విధానంలో పట్టుకుని ఫొటోలు తీసుకోవాలి. ఈ సమయంలో పైన ఉండే వ్యాల్యూమ్ బటన్ ను క్లిక్ చేస్తే ఫొటో తీయడం పూర్తవుతుంది. కొన్ని ఫోన్లలో డిఫాల్ట్ గానే వ్యాల్యూమ్ బటన్ కెమెరా బటన్ గానూ ఉపయోగపడుతుంది. కొన్నింటిలో మాత్రం సెట్టింగ్స్ లోకి వెళ్లి వ్యాల్యూమ్ బటన్ ను షట్టర్ బటన్ గా ఎంపిక చేసుకునే అవకాశం ఉందేమో చూడాలి. ఇలా అవకాశం లేకపోతే ఆండ్రాయిడ్ థర్డ్ పార్టీ యాప్స్ అందుబాటులో ఉన్నాయి. గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్స్ లో సెట్ స్టబిలెటీ ఆప్షన్ ను కూడా ఓకే చేసుకోవాలి. అప్పుడు కొంచెం షేక్ అయినా ఇమేజ్ దెబ్బతినకుండా ఉంటుంది.

వెలుగు...ఫొటోగ్రఫీకి వెలుగు ప్రాణావసరం. మరి ఈ వెలుగు ఎంత ఉండాలన్నది తెలిస్తే ఫొటోలను అద్భుతంగా తీయడం సాధ్యపడుతుంది. కొన్ని ఫొటోలకు గోల్డెన్ అవర్ కీలకం. సూర్యోదయం అయిన వెంటనే అలాగే, సూర్యాస్తమయానికి ముందు సమయాన్ని ఫొటోగ్రఫీ పరంగా గోల్డెన్ అవర్ గా పేర్కొంటారు. ఈ సమయంలో వెలుగు స్థిరంగా ఉంటుంది. ల్యాండ్ స్కేప్ షాట్స్ కు ఇది చాలా అనుకూలమని ఫొటోగ్రఫీ నిపుణుల అభిప్రాయం. మిట్ట మధ్యాహ్నం, మంచుతో కూడిన, మేఘాలతో కూడిన పరిస్థితులు ఫొటోగ్రఫీకి అనుకూలం కాదు. అయినా ఈ సమయాల్లో ఫొటోలు మెరుగ్గా ఉండాలంటే పోట్రయిట్ లో తీసుకోవాలి. దీనివల్ల ఇమేజ్ లో ఇతర విషయాలు పెద్దగా పడవు. ఇండోర్ (భవనాల్లోపల)లో ఫోటోలు తీస్తున్నట్టం ఋతే తగినంత వెలుగు ఉందా? లేదా? అన్నది చెక్ చేసుకోవాలి.

వెలుగు తక్కువగా ఉంటే ఫ్లాష్ లైట్ వాడొద్దు. దీనివల్ల ఫొటోల నాణ్యత ఏమంత మెరుగ్గా రాదు. కెమెరా ఎక్స్‌పోజర్, ఐఎస్ వో లెవల్స్ ను పెంచడం కంటే కూడా విడిగా ఐ బ్లేజర్ (వెలుగును ఇచ్చేది) ను వాడడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది. ఇంకా రాత్(సమయాల్లో ఫొటోగ్రఫీకి అనుకూలంగా నైట్ కెమెరా (ఆండ్రాయిడ్) నైట్ క్యామ్ (ఐవోఎస్) యాప్స్ ను డౌన్ లోడ్ చేసుకోవడం వల్ల మంచి ఫొటోలు తీసుకోవచ్చు. అలాగే, ఫొటోలకు ఎంచుకునే దృశ్యం వెనుక లైటింగ్ ఎక్కువగా ఉండకూడదు. కెమెరా యాప్ ఆన్ చేసిన వెంటనే స్నాప్ తీసేయడం కరెక్ట్ కాదు. దీనివల్ల పిక్చర్ ఆరంజ్ కలర్ లో వస్తుంది. కొన్ని సెకన్ల పాటు ఆగితే కెమెరా యాప్ అక్కడున్న వెలుగుకు తగ్గట్టు అడ్జస్ట్ అవుతుంది. దాంతో పిక్చర్ క్వాలిటీగా వస్తుంది.

ఫొటో కూర్పు ఫొటోలు తీసే విషయంలో అనుభవం లేని కొత్త వారు గ్రిడ్ వ్యూ సాయం తీసుకోవచ్చు. చాలా స్మార్ట్ ఫోన్లలో ఈ ఆప్షన్ ఉంటోంది. దీన్ని ఆన్ చేస్తే స్క్రీన్ పై గీతలతో కూడిన తొమ్మిది గళ్లు ఏర్పడతాయి. అప్పుడు తీయాలనుకున్న చిత్రం (సబ్జెక్ట్) ఈ గ్రిడ్స్ లైన్స్ రెండు కలిసే చోట ఉండేలా చూసుకోవాలి. దీనివల్ల మరింత బ్యాలన్స్‌తో సహజంగా వచ్చేందుకు ఈ విధానం ఉపయోగపడుతుంది. ఫోటోలో బంధించే దృశ్యం మొత్తం ఫోటోను కవర్ చేసేలా ఉండకూడదు. మూడింట ఒక వంతునకే పరిమితం కావాలని నిపుణులు సూచిస్తున్నారు. మిగిలిన రెండు వంతులు నెగటివ్ స్పేస్ కు కేటాయించాలి (ఉదాహరణకు ఓ పాపను ఫోటో తీయాలనుకుంటే ఫోటో మొత్తం కేవలం పాపే ఉండేలా తీయకూడదు). దానివల్ల సబ్జెక్ట్ ప్రముఖంగా కనిపిస్తుంది.

ఫొటోలకు ఫోటో ఎడిట్ యాప్స్ ద్వారా మరింత మెరుగులు అద్దుకోవచ్చు. ఇందుకోసం కెమెరా , కెమెరా ఎఫ్ వీ 5 ఇంకా ఎన్నో అందుబాటులో ఉన్నాయి. ఫోటో షాప్ ఎక్స్ ప్రెస్ (ఐవోఎస్, యాండ్రా యిడ్), పిక్స్ ఎల్ఆర్ ఎక్స్ ప్రెస్ (ఐవోఎస్, ఆండ్రాయిడ్) వంటి యాప్స్ క్రాప్, రొటేట్, ఫ్లిప్ వంటి సదుపాయాలు వీటిలో ఉన్నాయి.

బ్యాక్ గ్రౌండ్ ఓ అంశాన్ని తెలియజేసేందుకు బ్యాక్ గ్రౌండ్ ను కూడా ఉపయోగించుకోవచ్చు. ముగ్గురు వ్యక్తులు భవనం కింద కూర్చుంటే, జూమిన్ కు బదులు జూమవుట్ చేసి ఆ భవనాన్ని చూపించి ఇది కూలడానికి సిద్ధంగా ఉందని తెలియజేయవచ్చు. ప్రకృ్ఎతి విపత్తుకు గురైన ప్రదేశంగా చూపించొచ్చు. ముందు భాగంలో కనిపించే ప్రదేశం కూడా ఫొటోకు బలాన్నిచ్చేదే.

ఆ క్షణాలు కీలకం ఫొటోలు తీసే విషయంలో ఓపిక చాలా అవసరం. ఓ కార్యక్రమం జరుగుతోంది. అందులో అద్భుతమైన క్షణాలను కెమెరాలో బంధించాలంటే అనుక్షణం వేచి చూడాలి. భావోద్వేగాలు, ఆశ్చర్యం, అద్భుతం, విస్మయం కనిపించిన వెంటనే బంధించాలి. అప్పుడు అవి అద్భుత చిత్రాలుగా నిలబడతాయి.

ఒకటికి మించిన ఫొటోలు...స్మార్ట్ ఫోన్ లో ఫొటోలు తీసే విషయంలో గుర్తుంచుకోవాల్సిన విషయం ఒకే క్లిక్ తో ఆగిపోవద్దు. ఒక ఘటన లేదా దృశ్యాన్ని కనీసం రెండు, మూడు ఫొటోలైనా తీసుకోవాలి. ఆ తర్వాత ఏది మెరుగ్గా ఉందో దాన్ని ఉంచి మిగిలినవి ఎరేజ్ చేయవచ్చు. ముఖ్యంగా గ్రూప్ ఫొటోలు, సెల్ఫీలకు ఒకటి కంటే ఎక్కువ ఫొటోలు తీయడం తప్పనిసరి. ఎందుకంటే ఒక్కోసారి చేయి షేక్ అవొచ్చు. గ్రూపులోని వారిలో ఒకరో ఇద్దరో పక్కకు చూడడం, కను రెప్పలు ఆర్పడం వంటివి చేయవచ్చు.

సెట్టింగ్స్... స్మార్ట్ ఫోన్ కెమెరాకు సంబంధించి డిఫాల్ట్ మోడ్ సెట్ చేసి ఉంటుంది. కొంత మంది ఫోన్ కొని వాడేస్తారు తప్పితే వీటిని ఒక్కసారి కూడా పరిశీలించరు. పిక్చర్ నాణ్యత మెరుగ్గా ఉండాలంటే ఈ సెట్టింగ్స్ ను మార్చుకుంటూ ఉండాలి. ఫోకస్, ఎక్స్ పోజర్, వైట్ బ్యాలన్స్, ఐఎస్ వో ఇలా పలు ఆప్షన్లు సెట్టింగ్స్ లో ఉంటాయి. వైట్ బ్యాలన్స్ లో నాలుగు సెట్టింగ్స్ ఉంటాయి. ఫొటో తీసే చోట ఉండే వెలుతురును బట్టి తగిన ఆప్షన్ ఎంచుకోవాలి. క్లౌడీ, డే లైట్, ఫ్లోరసెంట్, ఇన్ కాండెసెంట్, ఆటో తదితర ఆప్షన్లు ఉండొచ్చు. వీటిలో క్లౌడీ, డే లైట్ ఆప్షన్లు అవుట్ డోర్ లో (బయట) ఫొటోలు తీసేందుకు అనువైనవి. ఫ్లోరోసెంట్, ఇన్ కాండెసెంట్ భవనం లోపల ఫొటోలకు ఉపకరించేవి. రిజల్యూషన్ ను అధిక స్థాయిలో సెట్ చేసుకుంటే దృ్ఎశ్యాల నాణ్యత మెరుగ్గా ఉంటుంది. లార్జ్ ఆప్షన్ సెట్ చేసుకుంటే జేపీఈజీ క్వాలిటీ 100 శాతం ఉంటుంది.

జూమ్ చేయొద్దు... స్మార్ట్ ఫోన్ కెమెరాల పరంగా జూమ్ ఇన్ ఆప్షన్ సెలక్ట్ చేసుకోవడానికి బదులు కొంచెం దగ్గరగా వెళ్లి ఫోటో తీస్తేనే క్వాలిటీ బాగుంటుంది. దీనివల్ల మంచి రిజల్యూషన్ తో ఫొటోలు వస్తాయి. కాకపోతే దీనివల్ల ఎక్కువ స్టోరేజీ కావాల్సి ఉంటుంది. ఈ రోజు అది పెద్ద సమస్య కాబోదు. మెమొరీ కార్డు ద్వారా స్టోరేజీని పెంచుకోవడం లేదా క్లౌడ్ స్టోరేజీ సదుపాయం వినియోగించుకోవడం ద్వారా ఫోన్ మెమొరీకి వెలుపల వీటిని స్టోర్ చేసుకోవచ్చు.

థర్డ్ పార్టీ కెమెరా యాప్స్... స్మార్ట్ ఫోన్ కెమెరాలో పరిమిత ఫంక్షన్లే ఉండే అవకాశం ఉంది. కనుక థర్డ్ పార్టీ యాప్స్‌ను డౌన్ లోడ్ చేసుకోవడం ద్వారా మరిన్ని సదుపాయలను వినియోగించుకోవచ్చు. వీటిలో ఐవోఎస్ కోసం కెమెరా , ఆండ్రాయిడ్ యూజర్లకు ప్రో క్యాప్చర్ ఫ్రీ అన్నవి అదనపు ఫీచర్లను జోడిస్తాయి. ఇంకా నైట్ క్యామ్, ప్రో హెచ్ డీఆర్ (ఐవోఎస్, ఆండ్రాయిడ్) యాప్స్ ను కూడా పరిశీలించొచ్చు. ఈ యాప్స్ ఎప్పటికప్పుడు అప్ డేట్ అవుతుంటాయి.

ఫొటో ఎడిటింగ్ యాప్స్...ఫొటోలకు ఫోటో ఎడిట్ యాప్స్ ద్వారా మరింత మెరుగులు అద్దుకోవచ్చు. ఇందుకోసం కెమెరా , కెమెరా ఎఫ్ వీ 5 ఇంకా ఎన్నో అందుబాటులో ఉన్నాయి. ఫోటో షాప్ ఎక్స్ ప్రెస్ (ఐవోఎస్, యాండ్రాయిడ్), పిక్స్ ఎల్ఆర్ ఎక్స్ ప్రెస్ (ఐవోఎస్, ఆండ్రాయిడ్) వంటి యాప్స్ క్రాప్, రొటేట్, ఫ్లిప్ వంటి సదుపాయాలు వీటిలో ఉన్నాయి.

ఐఎస్ వో... అడ్వాన్స్ డ్ కెమెరాల్లో ఐఎస్ వో ఆప్షన్ అని ఒకటి ఉంటుంది. ఇది వెలుగుకు ఇమేజ్ సెన్సార్ స్పందించడాన్ని అడ్జస్ట్ చేస్తుంది. తక్కువలో ఉంచితే వెలుగుకు సెన్సార్ స్పందించడం తక్కువగా ఉంటుంది. పెంచితే స్పందించే తత్వం వేగంగా మారుతుంది. స్పష్టమైన ఫోటోలు తీసుకోవాలనుకుంటే ఐఎస్ వో తక్కువలోనే ఉంచుకోవాలి.

షట్టర్ స్పీడ్...ఫొటోలోని దృశ్యం కనిపించే తీరు, ఫొటోల నాణ్యత, ముఖ్యంగా కదిలే వస్తువులకు సంబంధించి చిత్రాల నాణ్యతను షట్టర్ స్పీడ్ నిర్ణయిస్తుంది. షట్టర్ స్పీడ్ అంటే కెమెరాలోని ఇమేజ్ సెన్సార్ వెలుగును గ్రహించే సమయం. దీన్నే ఎక్స్ పోజర్ టైమ్ గా పేర్కొంటారు. ఫోటో తీసుకునేందుకు కెమెరా యాప్ ఆన్ చేయగానే అందులో ఉండే సెన్సార్ కు వెలుగు చేరే సమయం వేగం. ఈ సమయం ఎక్కువ ఉంటే ఎక్కువ వెలుగు సెన్సార్ ను చేరి, పిక్చర్ మరింత బ్రైట్ గా వస్తుంది. ఫోటో క్యాప్చర్ టైమ్ ఎక్కువగా ఉండేందుకు ఐఎస్ వో తక్కువగా సెట్ చేసుకోవాలి. పిక్చర్ క్వాలిటీ కోసం షట్టర్ స్పీడ్, ఐఓఎస్ వో మధ్య సమతుల్యం అవసరం. ఎక్కువ షట్టర్ స్పీడ్ అన్నది నీటి ప్రవాహాలకు ఉపయోగించొచ్చు. తక్కువ షట్టర్ స్పీడ్ చాలా వేగంగా కదిలే వాటిని క్యాప్చర్ చేసేందుకు ఉపయోగించుకోవాలి. అంటే నడుస్తున్న కారులోంచి బయటనున్న ప్రకృతి ఫోటోలు తీయడం వంటివి. మరీ తక్కువ షట్టర్ స్పీడ్ వల్ల ఫోటోలు డార్క్ గా వస్తాయి.



అలవాటు అనేదాన్ని అరికట్టకపోతే, అది త్వరలోనే ఒక అవసరంగా మారిపోతుంది.-సెయింట్ ఆగస్టన్



అంతా ఇలా అంటున్నారట...

ఇందులో నిజం ఎంతో అబద్ధం ఎంతుందో తెలియదు కాని ఛార్మిని ఉద్దేశించి పూరీ జగన్నాథ్ భార్య లావణ్య అన్నదని ప్రస్తుతం వైరల్ నడుస్తుంది. ఇటీవల పూరీ జగన్నాథ్‌కు డ్రగ్ కేసులో విచారణకు పిలిపించిన మాట అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పూరి భార్య లావణ్య సంచలన వ్యాఖ్యలు చేసినట్టుగా వార్తలు బయటకొచ్చాయి.

అంతా ఛార్మీ వల్లే...!


తన భర్త మాదకద్రవ్యాల కేసులో ఇరుక్కోవడానికి హీరోయిన్ చార్మీయే కారణమని దర్శకుడు పూరి జగన్నాథ్ భార్య లావణ్య, తన సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆమెను పరామర్శించడానికి వెళ్లిన సినీ పరిశ్రమ పెద్దల వద్ద లావణ్య కన్నీటిపర్యంతమైనట్లు వార్తలు వస్తున్నాయి. అంతేకాదు చార్మీతో ఉన్న అనుబంధం కారణంగానే తన భర్త పరాజయాల బాటలో పయనిస్తున్నాడని, ఆర్థికంగా దెబ్బతిని, సర్వనాశనం కావడానికి కూడా ఆమే కారణమని లావణ్య అన్నట్లు ఫిల్మ్‌నగర్ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి.

అలాగే చార్మి సోదరులకు పంజాబ్‌లోని డ్రగ్స్ ముఠాలతో సంబంధాలున్నాయని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. అమె తన భర్తను వాడుకుని వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు యత్నించిందని, చార్మి మాయలో పడి అసలు సమస్యను విస్మరించాడని పేర్కొన్నట్లు గుసగులాడుకుంటున్నారు. ఆ రాక్షసిని కలవద్దని చెప్పినందుకు ఇంటికి కూడా రావడం కూడా మానేశాడని లావణ్య వాపోయిందట. డ్రగ్స్ వ్యవహారంలో చార్మి సోదరులను విచారించేందుకు పోలీసులు పంజాబ్ వెళ్లాలని కూడా ఆమె కోరినట్లు తెలుస్తోంది. ఇంత రాద్ధాంతం అవుతున్నా, తన కుటుంబ జీవితం చెడిపోరాదన్న ఉద్దేశంతో భర్తను ఒక్క మాట కూడా అనలేదని లావణ్య ఆవేదన చెందినట్లు సమాచారం. ఇప్పుడు లావణ్య వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి.

మా అబ్బాయిలు అమాయకులు

టాలీవుడ్ లో సంచలనం కలిగిస్తున్న డ్రగ్ కేసులో ఇప్పటికే ఆర్టిస్టులు, టెక్నీషియన్లుకు నోటీసులు వెళ్లాయి. ఒక్కొక్కరుగా హాజరవుతున్నారు. ఈనేపథ్యంలో కొంతమంది నిర్మాతల కొడుకులు కూడా ఈరాకెట్‌లో ఉన్నారని ఊహాగానాలు వె లువడుతున్నాయి.

ప్రముఖ నిర్మాత సురేష్‌బాబు తన కొడుకులు అమాయకులనీ, అనవసరంగా ఈ వ్యవహారంలోనికి లాగొద్దని మీడియాను కోరారు.



ప్రస్తుతం టాలీవుడ్లో డ్రగ్స్ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే పన్నెండు మంది పేర్లు బయటకు రాగా, తమకు డ్రగ్స్‌తో ఎలాంటి సంబంధం లేదని మీడియా ముఖంగా కొందరు తారలు వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. తమకు డ్రగ్స్‌తో ఎలాంటి సంబంధం లేదని దయచేసి ఈ వివాదంలోకి లాగొద్దని రిక్వెస్ట్ చేస్తున్నారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారి అకున్ మాత్రం ఎనిమిది మంది సినీ ప్రముఖులకు మాత్రమే నోటీసులు అందజేశామని, సామాజిక మాధ్యమాల్లో వినపడుతున్న వారి పేర్లకు మాకు ఎలాంటి సంబంధం లేదని వ్యక్తం చేశారు.

నోటీసులు అందుకున్న వారిని త్వరలోనే విచరిస్తామని వెల్లడించారు. అయితే మీడియాలో వినిపించే పేర్లలో ప్రముఖ నిర్మాత సురేష్ బాబు ఇద్దరు కుమారులు రానా, అభిరామ్‌ల పేర్లు కూడా ఉన్నాయి. ఈ విషయంపై స్పందించిన సురేష్ బాబు.. ”కావాలనే కొందరు రానా, అభిరామ్‌లను ఈ వివాదంలోకి లాగుతున్నారని అన్నారు. మాకు ఎలాంటి నోటీసులు అందలేదని, ఎవరి దగ్గర నుండి ఫోన్లు కూడా రాలేదని స్పష్టం చేశారు.

డ్రగ్స్‌తో ఎలాంటి సంబంధం లేదని దయచేసి ఈ వివాదంలోకి లాగొద్దని రిక్వెస్ట్ చేస్తున్నారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారి అకున్ మాత్రం ఎనిమిది మంది సినీ ప్రముఖులకు మాత్రమే నోటీసులు అందజేశామని, సామాజిక మాధ్యమాల్లో వినపడుతున్న వారి పేర్లకు మాకు ఎలాంటి సంబంధం లేదని వ్యక్తం చేశారు.

మా కుటుంబంలో ఏ ఒక్కరికీ కూడా ఈ వివాదంతో సంబంధం లేదని వెల్లడించిన సురేష్ బాబు, ఇండస్ట్రీలో డ్రగ్స్‌కు అలవాటు పడిన ఆ పది మంది ఎవరో తనకు తెలియదని అన్నారు. పోలీసు డిపార్ట్మెంట్ వారి పేర్లను రహ స్యంగా ఉంచారని పేర్కొన్నారు”.

ఇది ఇలా ఉంటే, ఇండ స్ట్రీకు చెందిన ప్రముఖుల పేర్లు వెల్లడించకుండా జాగ్రత్తలు తీసుకుంటూ.. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేని వారి పేర్లను బయటపెట్టారనే మాటలు వినిపిస్తున్నాయి.

కొందరు విషయ పరిజ్ఞానం వల్ల మరికొందరు కార్యనిర్వహణ వల్ల విజయం సాధిస్తారు. కాని చాలా కొద్దిమంది మాత్రం ఏమిటో తెలుసుకోవడంలో విజేతలవుతారు. -ఎల్బర్ట్ హ్యూబర్డ్

మీకు తెలుసా...?





పద్యం గురించి తెలుసుకుందాం..!

తెలుగువారికి మాత్రమే సొంతమైన పద్యం ఒక అపురూపమైన అనుభూతి. మనం మన భావితరాల వారికి అందించవలసిన ఆస్తి. మరచిపోలేని, మరపురాని పద్య కవితా పితామహుల అపురూపపద్యమాలలు వాటి అర్థాలు ఒక్కొక్కొటిగా తెలుసుకుందాం..రండి..!

కాటివరకు వచ్చు కలగన్న బంధాలు
ఎంత ధనము దాచి నేమి ఫలము ?
మంచిచేత వచ్చు మరపురాని సుకీర్తి
విద్య నేర్చు బాల! వినయశీల!

భావం:
విద్యతో పాటు వినయము నేర్చు బాలుడా! ఒక మాట వినుము.
మనం ఎంతో ప్రేమతో, జీవితంలో పంచుకొన్న / పెంచుకొన్న బంధువులు, బంధాలు మనం ఈ లోకం నుంచి నిష్క్రమించిన తరువాత కాటి వరకు మాత్రమే రాగలవు. ఇతర సుఖసంతోషాలు అన్నీ విడిచి సంపాదించిన అమితమైన ధనములో కించిత్తు కూడా మనతో తీసుకొనిపోలేము. జీవించినంతకాలమూ మనము చేసిన మంచి పనులు మాత్రమే చిరకాలము కీర్తి ప్రతిష్టల రూపంలో ఇమిడించు మన తరగని సంపాదనలు.

పద్యం గురించి తెలుసుకుందాం...!

వయసున బెద్దని తలచుచు
బయనింపకు కుమతి దెసకు బడెదవు మాయన్
భయమెంచక స్వీయాత్మ ను
లయమొనర్పుము రయమున బరమున సుమేధా

భావము: వయసులో పెద్ద, అనుభవజ్ఞుడు అనుకొని ఒకానొక దుర్బుద్ధి గల మానవుని వద్ద సందేహ నివారణ చేసికొనే ప్రయత్నం చేసినట్లయితే, ఆ వ్యక్తి తన చెడు ఆలోచనా విధానమును నీ మనసు లోకి కూడా చొప్పించే ప్రయత్నము చేస్తాడు. అందువలన అటువంటి మాయకు, అనుమానములకు లోను గాక, మనస్సును పరమాత్మ యందు నమ్మకముంచి, లగ్నము చేసి ముక్తిని పొందే ప్రయత్నము చేయవలెను.

సర్వాంతర్యామి జ్యోతిష్యం

(గత సంచిక తరువాయి భాగం)

నాల్గవ భాగం నక్షత్రాల వివరణ

10వ నక్షత్రం మఖ :- **మఖాందొలికా పంచ.** అంటే ఇది 5 నక్షత్రములతో కలిసి పల్లకీ ఆకారంలో వుంటుంది. ఈ నక్షత్రానికి అధిదేవతలు పితరులు. ఇది కొన్ని శుభకార్యాలకు పరవాలేదు. పితరుల ఆశీసులు లభిస్తాయి.

11 వది పుబ్బ:- దీనినే పూర్వ ఫల్గుణి అని కూడా అంటారు. ఈ నక్షాత్రాధిపతి భగుడు.

12వ నక్షత్రం ఉత్తర. :- దీనిని ఉత్తర ఫల్గుణి అంటారు. దీనికి అర్యముడు అధిపతి. **పుబ్బ ఉత్తరౌ నేత్ర ద్వయోః** అంటే ఒక్కొక్క నక్షత్రానికి రెండు రెండు నక్షత్రాల చొప్పున కనుల జంటవలె వుంటాయి. పుబ్బా నక్షత్రం అర్జున జననానికి సంకేతం. ఈ నక్షత్రంలో కొనడానికి మంచిది. ఇక ఉత్తరా నక్షత్రములో అమ్మడానికి మంచిది. పూర్వాత్రయం శుభకార్యాలకు అంత మంచివికాదు. ఇవి నిషిద్ధ నక్షత్రాలు. అపౌరుషేయాలు.

మఖ పుబ్బ ఉత్తరా పాదం సింహం. అంటే మఖ 1,2,3,4, పాదాలు, పుబ్బ 1,2,3,4, పాదాలు, ఉత్తర మొదటి పాదం సింహరాశిలో వుంటాయి.

ఈ రాశికి కల పర్యాయపదాలు: మొదటిది సింహం అనగా పశువులను హింసించేది. మృగారి: మృగములకు శత్రువు. హరి ఏనుగులను మొదలగు వాటిని హరించేది. పంచాననం అంటే పెద్ద నోరుగలది. కంఠీరవం అనగ కంఠమునందు గొప్ప ధ్వని కలది. లేయం: ఆంగ్లములోని Leo అను పదానికి లేయం రూపాంతరం

ఈ రాశిలో వున్న నక్షత్రాలు సింహం ఆకారంలో కనపడతాయి. ఈ రాశి వారికి స్థిరత్వం వుంటుంది. ఎరుపురంగు కలిగి వుంటారు. అగ్నితత్వం, సత్వగుణం కలిగి వుంటారు. ఈ రాశ్యాధిపతి సూర్యుడు. గ్రహరాజు సూర్యుడైతే మృగరాజు సింహం

ఇక 13వది హస్త :- **హస్తా పాణీనాంపంచ.** అరచేతి ఆకారంలో 5 నక్షత్రాలు వుంటాయి. ఈ నక్షత్రాధిపతి సూర్యుడు. ఈ నక్షత్రంలో ముహుర్తం పెడితే పరహస్తగత మౌతుంది. చేతులతో చేసే పనులు ప్రారంభించవచ్చు.

14 వ నక్షత్రం చిత్త. :- **చిత్తా మౌక్తికం ఏకం.** ఇది ముత్యంలాగ ఒక్కటే నక్షత్రం వుంటుంది. చిత్తా శిరః ఒక నక్షత్రమువలె కనిపిస్తుంది. ఆధునిక యంత్రాలతో పరిశీలించి చూస్తే చుట్టూ చాలా నక్షత్రాలున్నట్లు అవి చిత్రవర్ణంగా భాసించడం వలన ఇది చిత్తా నక్షత్రమైంది. అధిష్టాన దేవత త్వష్ట ప్రజాపతి. దీనికి విశ్వకర్మ అధిపతి.

ఉత్తరా త్రయోః హస్త చిత్తార్థం కన్య

ఉత్తర 2,3,4 పాదాలు, హస్త 1,2,3,4 పాదాలు చిత్త 1,2 పాదాలు కన్యారాశిలో వుంటాయి.

> **ప్రశ్నలు-జవాబులు**
> పాఠకులు తమ జన్మించిన తేదీ తెలియకపోతే, వారు 1-249 సంఖ్యలలోపు ఒక సంఖ్యను ఎన్నుకొని, సెల్ నం. 95732 51184కు ఆ సంఖ్య, వారి సమస్యను తెలిపి, జవాబు పొందవచ్చు.

అంగన, స్త్రీ, వధువు, కన్య, కన్యక, అబల, రమణి, తరుణి, అనునవి మహిళకు పర్యాయపదాలైన పై శబ్దాలే కన్యారాశికి పర్యాయ పదాలైనవి. ఈ రాశిలో పుట్టిన వారికి రాశి బలం వున్నపుడు పైపేరును సూచించే లక్షణాలు వుండవచ్చు. ఇక ఈ రాశి స్వరూపం ఒక చేత అగ్ని కుండమును వేరొక చేత కంకిని ధరించిన కన్యవలె వుండును. ఈ రాశి వారిది ద్వంద్వవైఖరి. భూతత్వం, తమోగుణం, నలుపు రంగు. ఈ రాశ్యాధిపతి బుధుడు.

15వది స్వాతి. :- **స్వాతి మాణిక్యమేకం.** ఇదీ ఒక్క నక్షత్రమే. మాణిక్యం వలె ప్రకాశిస్తూ వుంటుంది. ఈ నక్షత్రానికి వాయువు అధిపతి. స్వాతీ నక్షత్రములో సూర్యుడుంటే తుఫానులు సంభవిస్తాయి.

ఇక 16 . విశాఖ :- దీనికి రాధ అని పేరు. **విశాఖకులాచక్రం పంచ.** 5 నక్షత్రాల కలయిక. ఇంద్రాగ్నులు అధిదేవతలు. ఇది విదళితశాఖ. తుఫానులను మెరుపుల వలన నివారించవచ్చు.

చిత్తార్థం స్వాతి విశాఖ త్రయోః తుల

చిత్త 3,4 పాదాలు స్వాతి 1,2,3,4 పాదాలు, విశాఖ 1,2,3 పాదాలు తులారాశిలో వుంటాయి.

తౌళి, వర్తకుడు, తులతో పని చేస్తాడు గనుక, వణిక్=వర్తకుడు, జూకం, తులాభృత్ మొదలగునవి తులారాశికివున్న ఇతర నామాలు. ఈ రాశి స్వరూపం త్రాసు చేత బూనిన మనుష్యునివలె వుంటుంది. వీరిది త్వరత్వరగా పనిచేసే స్వభావం. వాయుతత్వం, రజోగుణం. తెలుపురంగు. ఈ రాశికి శుక్రుడధిపతి.

ఇక 17వది అనూరాధ:- రాధ తరువాతది అనురాధ. **అనూరాధ జేష్టాంగుళ.** ఇది 3 నక్షత్రాలతో బిసవుష్పాకారంలో వుంటుంది. మిత్రుడనే సూర్యుడు అధిపతి.

18. జ్యేష్ట :- చత్రాకారత్రయం గొడుగు ఆకారంలో 3 నక్షత్రాలుంటాయి. ఇంద్రుడు అధిపతి. మంచి వర్షాలు సంభవిస్తాయని చెప్పవచ్చు.

విశాఖ పాదం అనూరాధ జ్యేష్టాంతం వృశ్చికం.

విశాఖ 4వ, పాదము అనురాధ 1,2,3,4పాదాలు జ్యేష్ట 1,2,3,4 పాదాలు వృశ్చిక రాశిలో వుంటాయి.

ఈ రాశి వృశ్చికం అంటే తేలు, అళి అంటే పెద్ద పురుగు, తేలు కూడా పురుగే, గనుక కీటం అను పేరు సరీసృపం గమన లక్షణాన్ని బట్టి ఆ పదాన్ని స్వీకరించారు. ఆంగ్లంలో స్కార్పియో (scorpio) అను పదానికి కార్పి రూపాంతరం.

ఈ రాశితేలు ఆకారములో వుంటుంది. వీరిది అవకాశాన్ని బట్టి నిర్ణయం తీసుకొనే స్వభావం. పొట్టిగా వుంటారు. పసుపురంగు. జలతత్వం, రజోగుణం కలిగి వుంటారు. రాశ్యాధిపతి కుజుడు.

డా. వి.వి రవి - వి. భానుమతి
శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్శిటీ
సెల్ నం. 95732 51184

అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు, వినయంగా వుండడం మంచిది కాదు. కానీ అందరూ నిన్ను ప్రశంసిస్తున్నప్పుడు వినయంగా వుండడం మాత్రం చాలా అరుదయిన విషయం. -సెయింట్ బెర్నార్డ్

నివేదా థామస్





తెలుగు, తమిళ, మలయాళ రంగాలకు సురపరిచితురాలు నివేదా థామస్. సన్ టీవీలో బాలనటిగా నటనకు శ్రీకారం చుట్టింది. మైడియర్ భూతం సీరియల్ ద్వారా మంచి గుర్తింపును పొందింది. కేరళ స్టేట్ ఫిలిం అవార్డు ఫర్ చిల్డ్రన్స్ విభాగంలో అవార్డు తీసుకోవడం విశేషం. తమిళ, మలయాళ సినిమా రంగాలకు ముందే పరిచయమైనా జెంటిల్‌మేన్ సినిమాతో తెలుగుతెరకు పరిచయం అయ్యింది.

ఆ సినిమా హిట్ అవ్వడంతో పాటు నిన్నుకోరి సినిమాలో నాని సరసన హీరోయిన్‌గా నటించడం ఆ సినిమా కూడా భారీ విజయాన్ని నమోదు చేసుకోవడంతో నివేదాథామస్ హిట్ హీరోయిన్ అనే సెంటిమెంటును కూడా సొంతం చేసుకున్నది. జూనియర్ ఎన్టీఆర్ తో జైలవకుశ సినిమాలో నటించడం విశేషం. అతి తక్కువ సమయంలో హేమాహేమీలతో సినిమాలు చేయడం అదృష్టం.

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాలో నటించే అవకాశం వస్తే ఎవరు మాత్రం వదులుకుంటారు. ఎగిరి గంతేసి, ఏ షరతులు లేకుండా ఆ సినిమాకి సైన్ చేస్తారు. కానీ తాను మాత్రం వదులుకున్నాను అంటోంది టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ నివేధా థామస్. అందుకు కారణం ఆమెని పవన్ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం అడగలేదట. పవన్‌కి చెల్లి పాత్రలో నటించాల్సిందిగా అడిగారట! తాను పవన్ సినిమాలో హీరోయిన్‌గా నటించాలని కోరుకుంటున్నాను కానీ పవన్‌కి సోదరి పాత్రలో నటించాలని కాదు అని తెలిపింది నివేధా థామస్.

నివేదాథామస్ మరిన్ని హిట్ సినిమాలలో నటించి మంచి నటిగా గుర్తింపు పొందాలని సూర్య అపరంజి కోరుకుంటున్నది.







ప్రత్యక్ష దైవాలకు ప్రణమామ్యహం!

కన్నవారిని గౌరవించేందుకు ... మదర్స్ డే , ఫాదర్స్ డే ఉన్నాయి కదా ... మళ్లీ ఈ తల్లిదండ్రుల దినోత్సవం ఎందుకు ? అనే కదా మీ సందేహం. నిజమే..కాని ఆది దంపతు లలాంటి . తల్లిదండ్రులను వేరువేరు గా గౌరవించడం అంటే..వారిని విడదీయడమే కదా ! అందుకే ...మదర్స్ డే ని , ఫాదర్స్ డే ని , రెండింటినీ కలిపి ఒకే రోజు సెలెబ్రేట్ చేస్తే బాగుంటుందన్న ఆలోచన లోంచి పుట్టిందే.. పేరెంట్స్ డే. అదే నండి తల్లిదండ్రుల దినోత్సవం. ప్రపంచ దేశాలకు పెద్దన్నలా భావిస్తున్న అమెరికాలో ఇది మొదలైంది.. అమెరికాలో ఫాదర్స్ డే ని జూన్ 3 వ ఆదివారము మదర్స్ డే ని -మే 2 వ ఆదివారము జరువుకునే ఆచారము ఉంది. పేరెంట్స్ డే ని ప్రతి సంవత్సరము జూలై 4 వ ఆదివారము జరువుతున్నారు . 1994 లో నాటి అమెరికా ప్రసిడెంట్ బిల్ క్లింటన్ ఈ శాస నంపై సంతకం చేసారు. అమెరికా సుప్రీం కోర్టు కూడా మదర్స్ డే , ఫాదర్స్ డేలను రద్దుచేసి తల్లిదండ్రుల విషయములో లింగభేదము ఉండ కుండా చూడాలన్న తీర్మాణాన్ని అంగీకరించింది. అప్పటినుంచి పేరెంట్స్ డే ని జరువుకోవడం ప్రపంచమంతటా వ్యాపించింది. కొరియా లో పేరెంట్స్ డే ని మే 08 న జరుపుకుంటారు. మన దేశంలో మాత్రం జూలై 4 వ ఆదివారమే జరుపుకుంటున్నాం. ఇది ఇపుడిప్పుడే ప్రాచుర్యంలోకి వస్తుంది. పేరెంట్స్ డే సంద ర్భంగా ప్రస్తుత సమాజంలో అమ్మా నాన్నల పరిస్థితి, బిడ్డల బాధ్యతలు గురించి ఓ సారి నెమరేసుకుందాం!









పిల్లలు పెద్దవుతున్నకొద్దీ... పక్షి గూడు కడుతుంది. గుడ్లు పెడుతుంది. వెచ్చగా పొదుగుతుంది. పిల్లల్ని గూట్లో వదిలేసి ఆహారానికి బయల్దేరుతుంది. దొరికినంతా నోటికి కరచుకుని, గబగబా గూటికొచ్చేస్తుంది. ఒక్కో ముక్కా పిల్లల నోట్లో పెడుతుంది. ఎలా తినాలో చెబుతుంది. ఎలా కూయాలో నేర్పుతుంది. ఎలా గాల్లో ఎగరాలో నేర్పిస్తుంది. చెప్పాల్సిందంతా చెప్పాక, నేర్పించాల్సినవన్నీ నేర్పించాక... తల్లి జీవితం తల్లిది. బిడ్డ జీవితం బిడ్డది. పిట్ట ఎగిరిపోతుంది. తనకో తోడు వెతుక్కుంటుంది. మళ్లీ ఆ పక్షుల జంటకు పిల్లలు. అవీ పెరిగిపెద్దవుతాయి. రివ్వున ఎగిరి ఎక్కడికో వెళ్లిపోతాయి. ఇదో చక్రం. నిరంతరం. తరంతరం. ఇక బిడ్డలు వెళ్తున్నప్పుడు బరువైన వీడుకోళ్లు ఉండవు. వెళ్లొద్దంటూ వేడుకోళ్లూ ఉండవు. పక్షులే కాదు, ఏ జీవుల్లోనూ మితిమీరిన మమకారం కనిపించదు. మనుషుల్లో తప్ప! పిల్లలు పెద్దవుతున్నకొద్దీ...పెద్దలు పిల్లలై పోతారు. బిడ్డల్ని వదిలి ఉండలేరు. ఒంటరితనం పట్టి పీడిస్తుంది. పిల్లల చదువులు, పెళ్లిళ్లు, ఉద్యోగాలు, వేరు కాపురాలు పేగు బంధానికి కఠిన పరీక్ష పెడతాయి.. పిల్లుల దూరంగా వెళ్లారని బాధపడుతూ, ఎలా ఉన్నారో అని బెంగపడుతూ, ఎప్పుడొస్తారా అని ఎదురుచూస్తూ.., తీరా వచ్చాక అప్పుడే వెళ్లిపోతున్నారని మధనపడుతూ... ప్రతి నిమిషం, ప్రతిరోజూ, బతుకంతా కుమిలిపోతూనే గడిపేస్తారు తల్లిదండ్రులు. అంటే ఎమ్టీనెస్ట్ సిండ్రోమ్ నడివయసు జీవితాలను సంక్షోభంలో ముంచెత్తుతుంది

విమ్టీనెస్ట్ సిండ్రోమ్ అంటే.. తల్లిదండ్రలకు పిల్లలే ప్రపంచం. వారిని పెంచి పోషించడం కోసం తమను తాము మరిచి పోతారు. పిల్లల భవిష్యత్తు కోసం రక్తమాంసాలు దారపోస్తారు. బడికి వెళ్లిన వారు ఇంటికి రావడం ఒక్క క్షణం ఆలస్యమైతే ఏమైందో అన్న బెంగతో విలవిలలాడి పోతారు. కన్నవారికి నిద్ర లేచింది మొదలు నిద్రపోయే వరకు పిల్లల మీదే ధ్యాస. ఉదయాన్ని నిద్ర లేపడం, బడికి రెడీ చెయ్యడం. టిఫిన్ తినిపించి, పాఠశాలకు పంపడం, సాయంత్రం ఇంటికి వచ్చాక, స్కూల్ డ్రెస్ విప్పడం, స్నానం చేయించడం, చిరుతిళ్లు సిద్ధం చేసి తినిపించడం.... రాత్ర భోజనానికి కూర్చున్నప్పుడు, వాడు చెప్పే కాలేజీ కబుర్లు వినడం, చదువుతూ చదువుతూ నిద్రలోకి జారుకుంటే దుప్పటి కప్పి, లైటు ఆర్పెయ్యడం అనేది వారికి నిత్య కృత్యం. ఇక ఆడపిల్ల విషయంలో ఆ అనుబంధం మరింత ఎక్కువగా ఉంటుంది. అలా పిల్లలే సర్వస్వంగా బతికిన వారికి, రెక్కలొచ్చిన పక్షుల్లా పిల్లలు ఎగిరి పోతే అనుభవించే ఒంటరితనపు బాధ వర్ణించడం సాధ్యమా? ..పిల్లలు పెరిగి పెద్దయ్యాక అబ్బాయి పైచదువులకు వెళ్లిపోతాడు. లేదంటే, పెళ్లిచేసుకుని వేరుకాపురం పెడతాడు. అమ్మాయి అత్తారింటికి బయల్దేరుతుంది. లేదంటే, అమెరికా చదువులకెళ్తుంది. కారణం ఏదెనా కావచ్చు. ప్రభావం మాత్రం ఒకేలా ఉంటుంది. పిల్లల చుట్టూ అల్లుకున్న తల్లిదండ్రుల జీవితాల్లో ఒక్కసారిగా శూన్యం. భరించలేనంత ఒంటరితనం. వారి జీవితంలో ఏదో వెలితి. చింత, చికాకు, ఒత్తిడి, అర్థంలేని భయం, లేనిపోని భ్రమలు, పిచ్చిపిచ్చి వూహలు, అపోహలు, అనుమానాలు, నిస్పృహ, పరధ్యానం... మనసునిండా బోలెడంత కల్లోలం. మానసిక శాస్త్రవేత్తలు ఈ సంక్షోభానికి పెట్టినపేరు ఎమ్టీనెస్ట్ సిండ్రోమ్. గూడు ఖాళీ అయిపోయి, గుండె బరువెక్కిపోవడం. కొన్నిసార్లు ఈ సిండ్రోమ్ ప్రభావాలు... కన్నవారికీ పిల్లలకూ మధ్య అగాథాన్ని సృష్టిస్తాయంటున్నారు శాస్త్రవేత్తలు. ఉదాహరణకు చదువులకో లేదా ఉద్యోగానికో తన పిల్లలను తండ్రి అంతదూరం పంపనని భీష్మించుకు కూర్చుంటాడు. కొడుకు వెళ్లితీరాల్సిందేనని పట్టుపడతాడు. ప్రాణంపోయినా సరే...అంటూ ఇద్దరూ శపథాలు చేసుకుంటారు. ఇష్టమెన కోర్సులో లేదా ఉద్యగంలో చేరలేక పోతున్నందుకు బిడ్డ ఏ అఘాయిత్యానికో వూనుకోవచ్చు. డిప్రెషన్‌లో కూరుకుపోవచ్చు. కొడుకు ఎడబాటును భరించలేక తల్లిదండ్రులు తీవ్ర నిర్ణయాలు తీసుకోవచ్చు. హింసాత్మకంగా వ్యవహరించవచ్చు. నిస్పృహలోంచి బయటపడి, ప్రశాంత చిత్తంతో ఆలోచిస్తే... ఎవరూ ఇలాంటి చర్యలకు ఒడిగట్టరు. ఇక కొందర్లో ప్రీ ఎమ్టీనెస్ట్ సిండ్రోమ్ లక్షణాలూ కనబడుతుంటాయి. బిడ్డ పదోతరగతి పరీక్షలు రాస్తున్నప్పుడే...భవిష్యత్‌లో తాము అనుభవించబోయే ఒంటరితనాన్ని తలుచుకుని కుమిలిపోతుంటారు. పొరుగింటి అమ్మాయి పెళ్లి జరిగినా, తమ కూతురు అత్తింటికి వెళ్లే ఘట్టాన్ని వూహించుకుని కన్నీళ్లుపెడుతుంటారు. అందుకే పిల్లలు ఒక విషయం గుర్తుంచుకోవాలి.... ఎవరి కలలు వారికుంటాయి. వాటిని నిజం చేసుకోవాలనుకోవడం తప్పుకాదు. ఇల్లొదిలి వెళ్లవచ్చు. అవసరమెతే, దేశం వదిలి కూడా వెళ్లవచ్చు. ఎంతదూరం వెళ్లినా..బిడ్డ దూరమెపో తున్నాడన్న భావన మాత్రం కలిగించకూడదు. చదువుల్లో ఉద్యోగాల్లో ఎంత తీరికలేకపోయినా... రోజుకు ఒకసారి, ఒక్క నిమిషం పలకరించినా... కన్నవారు సంతోషిస్తారు. అప్పుడప్పుడూ అమ్మానాన్నలకు ఎంపీత్రీ ప్లేయర్, కెమెరా, కంప్యూటర్... వంటి కానుకలు ఇవ్వండి. వాటి మీద ఆసక్తి లేకపోయినా, బిడ్డ ప్రేమగా ఇచ్చాడన్న మమకారంతో అయినా... ఉపయోగించడం నేర్చుకుంటారు. దీనివల్ల వారికో వ్యాపకం ఏర్పడుతుంది. మనసు పక్కదారి పట్టకుండా ఉంటుంది.

కన్నవారి జీవితంలో ఇది చాలా సంక్లిష్టమెన దశ. ఒకవెపు బిడ్డ దూరంగా వెళ్లిపోతున్నాడన్న బాధ వెంటాడుతూ ఉంటుంది. మరోవెపు ఆండ్రోపాజ్, మెనోపాజ్ చుట్టుముట్టే సమయమూ ఇదే. వీటన్నిటివల్ల మనసు అల్లకల్లోలంగా ఉంటుంది. అందుకే ఆ వయస్సులో తల్లిదండ్రులు ఎప్పుడెనా, కోపంగానో చికాకుతోనో మాట్లాడితే భరించండి. పెద్దరికాన్ని గౌరవించండి. నాన్న పరిస్థితి వేరు. ఉద్యోగం, వ్యాపారం, స్నేహితులు... అతని ప్రపంచం అతనికుంటుంది. అమ్మకు మాత్రం ఇల్లే లోకం. పిల్లలే సర్వస్వం. ఆమెకు ఎంత ధైర్యాన్నిస్తే అంత మంచిది. సెల్‌ఫోన్ కబుర్లలో మెయిల్స్ విషయంలో అమ్మకే కాస్త ఎక్కువ సమయం కేటాయించండి. .

పెద్దలూ జాగ్రత్త! పిల్లలు దూరమై పోగానే... ప్రపంచం చిన్నదై పోకూడదు. మరింత విస్తరించాలి. గతంలో పిల్లల పెంపకానికి కేటాయించిన సమయాన్ని సామాజిక సేవా కార్యక్రమాల వైపు మళ్లించండి. మొక్కల పెంపకం, పుస్తక పఠనం, సంగీతం... ఏదైనా ఏమెనా కావచ్చు హాబీతో ఒంటరితనాన్ని దూరం చేసుకోండి. కొత్త ప్రదేశాల సందర్శనం జీవితానికి కొత్త ఉత్సాహాన్నిస్తుంది. గుండెల నిండా ప్రేమ ఉంది. ఆ ప్రేమను అందుకోవాల్సిన బిడ్డలు మాత్రం దూరంగా ఉన్నారనే దిగులును జయించే మార్గాలు అన్వేషించండి. అనాథ శరణాలయాల్లోని పిల్లల్ని ప్రేమించండి. వారానికోరోజు వారితో గడపండి. రోజు ఆలయ దర్శనం, ధ్యానం, ప్రార్థన, ప్రాణాయామం, పురాణపఠనం కొండంత వూరటనిస్తాయి. మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. పిల్లల మీద దిగులుపెట్టుకుని నాలుగు గోడలకే పరిమితం కావడం అంత మంచిది కాదు. నిరాశ, నిస్పృహలు దీర్ఘకాలం కొనసాగితే... మానసిక నిపుణుడిని సంప్రదించడం మంచిది.

ఎందుకంత విషాదం... పిల్లులు పెద్దయ్యేవరకు కన్నవారి జీవితం.....కూతురిచుట్టో కొడుకుచుట్టో ముడిపడి ఉంటుంది. ఇద్దరూ ఉంటే... రెండు కళ్లే! దినచర్య, జీవనశెలి, ఆలోచనలు, ఇష్టాయిష్టాలు, కలలు, లక్ష్యాలు... ప్రతీదీ పిల్లలతో ముడిపెట్టుకోవడం అలవాటై ఉంటుంది. ఇప్పుడు హఠాత్తుగా... కళ్లముందు పిల్లలు లేకపోయేసరికి పిచ్చెక్కినట్టు అనిపిస్తుంది. భోజనం సయించదు. నిద్ర పట్టదు. ఎవరికోసం బతకాలన్న నిర్లిప్తత. గృహిణుల విషయంలో, ఒంటరి తల్లిదండ్రుల విషయంలో ఆ ప్రభావం మరీ ఎక్కువ.

ఒక్కసారి ఆలోచించండి! రెక్కలొచ్చిన పక్షులు ఎగిరి పో వడం సహజం. మరి మీ పిల్లలు పక్షులు కాదు. సమాజంలో గౌరవం, హోదా, ఉన్నతి కోసం మీరు పెంచిన మీ బిడ్డలు. మీ ఆశయ సాధన కోసం, వారి లక్ష్య సాధన కోసం మీకు దూరంగా వెళ్లడం తప్పదు కదా. ఎల్లకాలం మిమ్మలనే అంటి పెట్టుకంటే వారు ఎదిగేది ఎలా ఆలోచించండి.అందుకే బాధపడుతూ కూర్చుంటే ఏం లాభం? ఆరోగ్యం దెబ్బతింటుంది. డిప్రెషన్ వంటి జాడ్యాలు రావచ్చు. మీరు ప్రేమించే బిడ్డ దూరమెపోయాడన్న బాధలో, మిమ్మల్ని ప్రేమించే జీవితభాగస్వామినీ ఇతర కుటుంబ సభ్యుల్నీ నిర్లక్ష్యం చేయడకండి. మీరిలా కుంగిపోతున్నారని తెలిస్తే... చదువుల కోసమో, ఉద్యోగం కోసమో దూరంగా వెళ్లిన బిడ్డ, ప్రశాంతంగా ఉండగలడా అని ఆలోచించండి. మీరు అనారోగ్యంతో మంచపట్టినా, అనుకోనిది జరిగినా మీ బిడ్డ అనుకున్న లక్ష్యం చేరుకోగలడా చెప్పండి. ఇక లేక మీరు అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురు తన కోసం నాన్న బెంగపెట్టుకున్నాడనో, అమ్మ అన్నం మానేసిందనో తెలిస్తే ప్రశాంతంగా అత్తగారింటిలో కాపురం చేసుకోగలదా ఆలోచించండి. ముందుగా కన్నవారు పిల్లులు దూరమైనారన్న బాధనుంచి బయటపడాలి. ఏం ఫర్వాలేదు. మేం సంతోషంగా ఉంటాం. మీరూ సంతోషంగా ఉండండి. మా గురించి ఎలాంటి దిగులూ వద్దు. నిశ్చింతగా వెళ్లిరండి. అని పిల్లలకు ధైర్యం చెప్పాలి. వాళ్లను చిరునవ్వుతో సాగనంపాలి. ఆమాత్రం భరోసా చాలు... పిల్లల్లో ఆత్మవిశ్వాసం ఇనుమడిస్తుంది. గతంలో పరిస్థితులు వేరు. గంపెడు సంతానం. ఒకరి పెళ్లయిపోతే, మరొకరు సిద్ధంగా ఉండేవారు. లోటు తెలిసేది కాదు. ఒకరు పైచదువులకు వెళ్తే మరొకరు ఆ స్థానాన్ని భర్తీచేసేవారు. వెలితి అనిపించేది కాదు. ఇప్పుడలా కాదు. ఇద్దరు లేదా ఒకరు. మనసంతా వారిమీదే. ఆలోచనలన్నీ వారిచుట్టే. ఇరవై ఏళ్లు వచ్చేదాకా ఆ పిల్లలు ఒక్కరోజంటే ఒక్కరోజు కూడా కన్నవారికి దూరంగా ఉన్న దాఖలాలుండవు. ఇక పిల్లల విషయానికి వస్తే ... లక్ష్యాలూ బాధ్యతలూ ఆ సమస్యను వీలైనంత తొందరగా అధిగమించే శక్తినిస్తాయని గుర్తించాలి. కొత్త స్నేహాలు, కావలసినంత స్వేచ్ఛ... ఇంటి దిగులును మరిపిస్తాయి. ఇక్కడ... కన్నవారిని మాత్రం, పిల్లల ఆలోచనలే వెంటాడుతుంటాయి. తమకు దూరంగా ఎలా ఉన్నారో అన్న దిగులు కన్నవారిని వెంటాడుతుంది. ఇక్కడ తల్లిదండ్రులు ఒక్కటి ఆలోచిం చాలి... బాబోపాపో పుట్టగానే... పెద్ద చదువుల కోసం, బంగారు భవిష్యత్ కోసం పొదుపు చేయడం మెదలుపెడతారు. చక్కని చెల్డ్ ప్లాన్ గురించి పదిమందినీ వాకబు చేసారు. అమ్మాయి పెళ్లికి నగోనట్రో చేయించిపెడతారే. ఘనంగా పెళ్లిచేయడానికి ఎంతోకొంత వెనకేసుకుంటారు. ఇలా ఆర్థిక విషయాల్లో ఉన్న ముందు చూపు... భావోద్వేగాల దగ్గరికి వచ్చేసరికి ఎందుకు చూపించరు. ఏదో ఒక రోజు పెద్ద చదువులకో ఉద్యోగాలకో ఇల్లొదిలి వెళ్లాల్సినవారే... అన్న మానసిక సంసిద్ధత ఉంటే... రెక్కలొచ్చి ఎగిరిపోతున్న పిల్లల్ని చూసి విలవిల్లాడిపో వాల్సిన పని ఉండదు కదా! అందుకే పిల్లులు పెరిగి పెద్దై , బతుకో పోరులో దూరంగా వెళ్లినప్పుడు ఆవహించే ఎమ్టీనెస్ట్ సిండ్రోమ్ ప్రభావాన్ని తప్పించుకోడానికి ముందస్తు ప్రణాళిక అవసరం. పిల్లలు ఎదుగుతున్న వయసులోనే ఆ ప్రయత్నం మెదలుకావాలి. ఏడాదికి ఓ వారంరోజులు పిల్లల బాధ్యతల్ని ఆత్మీయులకు అప్పగించి తల్లిదండ్రులు ఏ విహార యాత్రలకో వెళ్లి రావచ్చు. వాళ్లు పెరిగి పెద్దయి...గడపదాటుతున్నప్పుడు బిక్కుబిక్కుమనకుండా ఈ అనుభవం పనికొస్తుందంటున్నారు సైకాలజిస్టులు.

ఏ తల్లిదండ్రులెనా, మా పిల్లలకు ఏమీ తెలియదు. అన్ని పనులూ మేమే చేసిపెట్టాలి...అని చెప్పుకుంటే, అది గొప్ప కాదు. పెంపకంలో లోపం. పట్టు సడలిస్తే పిల్లలెక్కడ దారితప్పుతారో అన్న అపనమ్మకమూ కావచ్చు. అలాంటి ఆలోచన వల్ల పిల్లల వ్యక్తిత్వవికాసాన్ని తల్లిదండ్రులు దెబ్బతీస్తున్నారన్న అక్షర సత్యం. అందుకే వయసు వచ్చాక..కొన్ని విషయాల్లో స్వతంత్రంగా వ్యవహరించే స్వేచ్ఛ పిల్లలకు ఇవ్వాలి. మరికొన్ని విషయాల్లో మనం మార్గదర్శనం చేయాలి. వాళ్లే నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించాలి.పిల్లుల పెరిగి పెద్దై వివిద కారణాల వల్ల దూరంగా వెళ్లినప్పుడు.. దంపతులు ఒకరికొకరు ధైర్యం చెప్పుకోవాలి. ఒకరి ఆవేదన ఒకరు అర్థంచేసుకోవాలి. జీవితభాగస్వామికి మరింత సమయం కేటాయించాల్సిన సమయం ఇది. పెళ్లయిన కొత్తలో ఏకాంతం కోసం ఎంత తహతహలాడారో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి. ఆ అవకాశం ఇప్పుడు కోరకుండానే దక్కింది. మనసారా మాట్లాడుకోండి. తీపి జ్ఞాపకాలు నెమరేసుకోండి. పాత ఆల్బమ్‌లు ముందేసుకోండి. చిన్ననాటి స్నేహితులకు ఫోన్లు చేయండి. పాత నేస్తాల్ని పలకరించండి. చూడాలనుకున్న ప్రదేశాలు చూసి రండి. ఆలూమగలు దగ్గరైనకొద్దీ ఎమ్టీనెస్ట్ సిండ్రోమ్ దూరంగా పారిపోతుంది.

కాలం మారింది.... కాలం మారింది.... టెక్నాలజీ మారింది. ఇంటర్నెట్ యుగంలో ఉన్నాం. చిన్న మీట చాలు. వందలమెళ్ల దూరంలో ఉన్న కొడుకుతో మాట్లాడవచ్చు. చిన్న పరికరం చాలు. సప్తసముద్రాలకు అవతల ఉన్న కూతుర్ని కళ్లారా చూసుకోవచ్చు. ఆ పక్కన వాళ్లు..ఈ పక్కన మీరు.. తింటూ మాట్లాడుకోవచ్చు. కాఫీ తాగుతూ కబుర్లు చెప్పుకోవచ్చు. ఇంటర్నెట్‌తో పరిచయం పెంచుకుంటే, సగం సమస్య పరిష్కారం అయిపోయినట్టే. టెలికాం సర్వీసు ప్రొవైడర్లు మీలాంటి వారికోసమే సకుటుంబ ప్యాకేజీలు ప్రకటిస్తున్నారు. పైసాఖర్చు లేకుండా ఆత్మీయుల నంబర్లుకు అపరిమితంగా మాట్లాడుకోవచ్చు. పిల్లలు దూరదేశాల్లో ఉంటే, ఏడాదికోసారి మీరు వెళ్లవచ్చు. ఏడాదికోసారి వాళ్లను రమ్మని చెప్పవచ్చు. అలా మెత్తం రెండుసార్లు కలుసుకునే అవకాశం ఉంటుంది. మరీ చూడాలనుకుంటే, విమానాలున్నాయి. దేశంలో ఏ మూల నుంచి ఏ మూలకైనా కొన్ని గంటల్లో వెళ్లిరావచ్చు. విదేశీ ప్రయాణాలూ మునుపటి కంటే తేలికైపోయాయి. టెక్నాలజీ దూరాల్ని ఎప్పుడో గెలిచేసిందని గుర్తించాలి.పిల్లలను ఎన్ని సముద్రాలు దాటైనా చదువుకోనివ్వండి. ఎన్ని ఖండాలు దాటైనా ఉద్యోగాలు చేసుకోనివ్వండి.

రామాయణ కాలంలోనూ... రాముడిని యాగసంరక్షణకు పంపమని విశ్వామిత్రుడు కోరతాడు. పసివాడిని అంతంతదూరం పంపేదిలేదని మహర్షి ఆదేశాన్ని ధిక్కరిస్తాడు దశరథుడు. అంతలోనే ఆ కోపిష్టి విశ్వామిత్రుడు తన బిడ్డకు ఎక్కడ శాపం పెడతాడో అని భయం. కావాలంటే, సర్వసైన్యాన్నీ పంపి యాగసంరక్షణ చేస్తానని విన్నవించుకుంటాడు. కన్నీళ్లు పెట్టుకుంటాడు. ప్రీ-ఎమ్టీనెస్ట్ సిండ్రోమ్ లక్షణాలే అంటారు మానసిక నిపుణులు. వశిష్టాది రుషులు ధైర్యం చెప్పాకే దశరథుడి మనసు కుదుటపడుతుంది. రామలక్ష్మణుల ప్రయాణానికి ఆమోదం తెలుపుతాడు. దశరథుడు భయాల్ని గెలవకపోతే, భ్రమల్ని తొలగించుకోకపోతే రాముడు ఎన్నో అమూల్యమెన అవకాశాల్ని కోల్పోయేవాడు. అహల్యకు శాపవిమోచనం కలిగించేవాడు కాదు. విశ్వామిత్రుడి నుంచి దివ్యాస్త్రాలు పొందగలిగేవాడు కాదు. భవిష్యత్‌లో అరణ్యవాసం చేయడానికి సరిపడా అనుభవమూ దక్కేది కాదు. అన్నిటికీ మించి, స్వయంవరానికి వెళ్లగలిగేవాడు కాదు. సీతమ్మను మనువాడేవాడు కాదు. సీతారాముడు అయ్యేవాడు కాదు. రామాయణంమలో ఈ కథ మనకు నేర్పించేంది ఏమిటంటే కన్నమమకారం... నిచ్చెనలా తోడ్పడాలి. ముళ్లకంచెలా అడ్డుపడకూడదన్న సత్యం తెలుసుకుంటే.. గూడు ఖాళీ అయిందని కుమిలిపోతూ కూర్చోం. నిన్నమొన్న నడక నేర్చిన మన బిడ్డలు ఎంత అందంగా ఎంత పొందికగా మరెంత సమర్థంగా కొత్త గూడును కడుతున్నారో అని గర్వంగా చూస్తూ ఉంటాం. అప్పుడిక మరే దిగులూ ఆందోళనా కూడా మన దరిదాపులకైనా రాలేవు.

వున్నామ నరకం నుంచి తప్పిస్తారో లేదో కానీ....., ఇక ఒక్కసారి మహాభారతంలోకి తొంగి చూస్తే... శ్రవణ కుమారుని కథ పిల్లలకు తల్లిదండ్రుల పట్ల ఉండాల్సిన మమకారం, బాధ్యతను గుర్తుకు చేస్తుంది. శ్రవణ కుమారుని తల్లిదండ్రులిద్దరూ అంధులు.. శ్రవణుడికి వూహ తెలిశాక అమ్మానాన్న కష్టాలను చూసి చలించిపోయాడు. కళ్లు లేకతత.. పుణ్యక్షేత్రాలను చూసే భాగ్యం లేదని బాధ పడే తల్లిదండ్రుల కోరిక తీర్చటం కోసం కావడిలో ఇద్దరినీ కూర్చోబెట్టుకుని తీర్థయాత్రలకు బయల్దేరుతాడు. దురదృష్టవశాత్తు అడవిలో దశరథమహారాజు బాణం దెబ్బకు గురవుతాడు.ప్రాణం పోతున్న సమయంలో కూడా ఆ మహారాజుతో తన తల్లిదండ్రుల గురించే చెబుతాడు. వారిని బాగా చూసుకోమని చెప్పి ప్రాణాలు విడుస్తాడు.... ఇది పురాణగాథే కావచ్చు.. మన తల్లిదండ్రులపట్ల మనం ఎలా ప్రవర్తించాలో చెప్పిన కథ. మన బాధ్యతను గుర్తు చేసే కథ. మరి మనం ఏం చేస్తున్నాం? మనకు జన్మనిచ్చి.. నిలబడడానికి ఆసరా ఇచ్చి.. తలెత్తుకు తిరగడానికి మంచి జీవితాన్నిచ్చి.. ఓ స్థాయికి చేర్చిన అమ్మానాన్నలను మనం ఎలా చూస్తున్నాం..? ఆసరాగా ఉండాల్సిన సమయంలో అన్నం పెడుతున్నామా..? కాస్తంత ఆప్యాయతానురాగాలను చూపుతున్నామా..? ఒక్కసారి ఆలోచించుకోండి. లేదంటే పైన చెప్పిన శ్రవణ కుమారుని కథ పదే పదే చదువుకోండి. మీ తల్లిదండ్రుల పట్ల మీ బాధ్యతేంటో తెలుస్తుంది.

ఈ దుస్థితికి మూలాలు ఎక్కడ? ఎవరిది తప్పు?

ఈ దుస్థితికి మూలాలు ఎక్కడ? ఎవరిది తప్పు? సామాజిక పరిస్థితుల ప్రభావం ఎంత? ఈ దుర్భత స్థితి నుంచి అమ్మా నాన్నలను కాపాడుకోవాలంటే ఏం చేయాలి? ఎవరి బాధ్యత ఎంత? సమాజంలో పెరిగి పోతున్న పాశ్చాత్య విషసంస్కృతి దీనికి ఓ కారణం అని చెప్పక తప్పదు. పూర్వం చిన్నప్పటి నుంచే తల్లిదండ్రులంటే భయం, గౌరవం ఉండేవి. ప్రస్తుతం అందుకు పూర్తిగా భిన్నంగా ఉంది. సహజంగా పిల్లల వయసు పెరిగిన కొద్దీ తల్లిదండ్రులకు పెంపకంపై శ్రద్ధ తగ్గుతుంది. కాని తల్లిదండ్రులు ఎదుగుతున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. చదువుతున్న అన్ని దశల్లోనూ వారిపై పూర్తి పర్యవేక్షణ ఉండాలి. ఉమ్మడి కుటుంబాలు పోయి చిన్నకుటుంబాలు పెరిగిపోవడం కూడా ఈ దుస్థితికి మరోకారణం. ఇంట్లో పెద్దలుంటే సంప్రదాయాలు, క్రమశిక్షణ అలవడతాయి. పెద్దల సమక్షంలో పెరగకపోవడం వల్ల పిల్లలకు, పెద్దలకు మధ్య అంతరం పెరుగుతోంది. ప్రస్తుతం అంతా యంత్రాలతోనే పనిచేస్తున్నారు. దీంతో పిల్లలకు, తల్లిదండ్రులకు మధ్య దూరం పెరుగుతోంది. ఇంట్లో భార్యాభర్తలిద్దరూ ఉద్యోగం చేస్తుండడంతో పిల్లలను కూడా పట్టించుకోవడం లేదు.

కాసింత ప్రేమను పంచండి.. కేవలం మూడు, నాలుగు లక్షల రూపాయలు పెట్టి కొనుకున్న కారుపైన చిన్న మరక పడితే అల్లాల్లాడిపోయే వ్యక్తులు... తమను మూడు దశాబ్దాలు పాటు వ్యయప్రయాసలు కోర్చి పెంచి ఓ స్థాయికి చేర్చి.. మంచి జీవితాన్నిచ్చిన తల్లిదండ్రులను మాత్రం నిర్లక్ష్యం చేస్తుండటం దురదృష్టకరం. ప్రస్తుత సమాజ ధోరణినికి ఈ మాటలు మాట అక్షర సత్యాలు. పిల్లలు ఓ స్థాయికి వచ్చిన తరువాత తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల పట్ల వ్యవహరిస్తున్న తీరును ఎంత చెప్పుకున్నా తక్కువే. వృత్తిపరంగా కావచ్చు... సామాజికంగా కావచ్చు.. ఆర్థికంగా కావచ్చు.. మనం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారు. . ఎన్నో సందర్భాల్లో..ఇంకెన్నో విషయాల్లో రాజీ పడుతున్నారు. కాని, వృద్ధాప్యంలో ఓ తోడో కోసం... ఓ తీయనైన మాట కోసం.. అల్లాడిపోతున్న తల్లిదండ్రుల విషయంలో మాత్రం సహనం చూపటం లేదు లేదు నేటి కొడుకులు.

అలనాటి తారలు



ఫైర్ బ్రాండ్ విజయశాంతి

దక్షిణ భారత సినీ రంగంలో విశ్వ నట భారతిగా వినుతికెక్కిన విజయశాంతి తెలుగు చలన చిత్రాలలో ప్రసిద్ధిగాంచిన నటి. ఈమె జూన్ 24, 1964న వరంగల్లో జన్మించి, మద్రాసులో పెరిగింది. విజయశాంతి పిన్ని విజయలలిత కూడా అలనాటి తెలుగు సినిమా నటే. విజయశాంతి అసలు పేరు శాంతి. ఆమె తెరపేరు లోని విజయ తన పిన్ని విజయలలిత పేరు నుండి గ్రహించబడింది. విజయశాంతి తన 7వ సంవత్సరములోనే బాలనటిగా సినీరంగములో ప్రవేశించినట్లు వినికిడి, కానీ ఆమె బాలనటిగా నటించిన చిత్రాల వివరాలు అందుబాటులో లేవు. ఆమెను కథానాయకిగా తెరకు పరిచయము చేసినది ప్రముఖ తమిళ దర్శకుడు భారతీరాజా. ఆయన దర్శకత్వంలో 1979లో వచ్చిన తమిళ సినిమా కల్లుక్కుళ్ ఈరమ్ (రాళ్లకూ కన్నీరొస్తాయి) కథానాయికగా విజయశాంతి మొదటి సినిమా. తన మాతృాభాష తెలుగులో విజయశాంతి తొలి చిత్రం అదే ఏడాది (1979) అక్టోబరులో ప్రారంభమై ఆ తరువాతి ఏడు విడుదలైన కిలాడి కృష్ణుడు. ఈ చిత్రంలో హీరో సూపర్ స్టార్ కృష్ణ; చిత్ర దర్శకురాలు విజయనిర్మల.

విజయశాంతి కథానాయికగా పరిచయమైన మొదటి నాలుగు సంవత్సరాల పాటు పరిశ్రమలో నిలదొక్కుకోవటానికి గ్లామర్ ప్రధానమైన పాత్రలనే ఎక్కువగా పోషించింది. వాటిలో చెప్పుకోదగ్గవి ఏవీ లేనప్పటికీ ఉన్నంతలో మహానటులు ఎన్టీయార్, ఏయెన్నార్ ల కలయికలో వచ్చిన 'సత్యం – శివం'లో ఆమె పోషించిన పాత్ర కొద్దిగా గుర్తు పెట్టుకోదగ్గది. ఈ నాలుగేళ్లలో ఆమె ఎక్కువగా తమిళ చిత్రాల్లోనే నటించింది. విజయశాంతికి తెలుగులో నటిగా గుర్తింపు తెచ్చిన సినిమా టి.కృష్ణ దర్శకత్వంలో ఈ తరం సంస్థ 1983లో నిర్మించిన నేటి భారతం. అప్పటి నుండి ఆమె వెనుదిరిగి చూసుకోనవసరం లేకుండాపోయింది. క్రమంగా కథానాయికగా ఒక్కో మెట్టే అధిరోహిస్తూ దక్షిణ భారత చలనచిత్ర చరిత్రలోనే మరే నటీ అందుకోలేని స్థాయికి చేరింది.

అటు సినిమాల్లోనూ , ఇటు రాజకీయాల్లోనే ఫైర్ బ్రాండ్ గా పేరొందిన విజయశాంతి అనేక రెబల్ పాత్రల్లో నటించి పేరు ప్రఖ్యాతులు గడించింది.



అందాల తార రాశి

దక్షిణాదిన మరో అందాలరాశి హీరోయిన్ రాశి. బాలనటిగా మంచి పేరు తెచ్చుకున్న రాశి తెలుగు , తమిళ హీరోలు అందరి అగ్ర నటుల సరసన నటించింది. తెలుగు లో అగ్ర హీరోలు పవన్‌కల్యాణ్, బాలకృష్ణ, మోహన్‌బాబు, రవితేజ, గోపీచంద్‌లతో కలిసి నటించి అనేక హిట్ సినిమాలు సొంతం చేసుకుంది. సమారు 50 సినిమాలలో హీరోయిన్‌గా తెలుగు లో నటించిన రాశి గ్లామర్ నటి పేరుపొందారు.

కొన్ని సినిమాల్లో ఐటం సాంగ్స్‌లో కూడా నటించింది రాశి. రాశి చాలా కాలం తరువాత సినిమాల్లో రీఎంట్రీ ఇచ్చారు. పెళ్లి అనంతరం నటనకు స్వస్తి చెప్పిన రాశి ఈమధ్యనే లంక అనే సినిమాలో తన నటన విశ్వరూపాన్ని ప్రదర్శించారు. లంక సినిమాలో తన నటనకు విమర్శకుల ప్రశంసంలు పొందారు. రాశి రీఎంట్రీ సక్సెస్ సాధించడంతో పలు సినిమాల్లో ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. రాశిని మరల బిజీ నటిగా ఎక్కువ సినిమాల్లో నటించి తన అభిమానులను మరింత అలరించగలర ని కోరుకుందాం.

తనకి తాను యజమాని కాలేని మనిషి ఎన్నటికీ స్వతంత్రుడు కాలేడు - ఎపిక్టెటస్

కొత్త కథ

ఉడ్తా ఉడ్తా ప్యార్...!

తనొక పరభాషా కవిత్వం.. నిఘంటువులెన్ని వెతికినా స్పష్టమవని అర్థం.. ఏ అనువాద కుడికీ అలవి కాని భావ సౌందర్యం.. తన అమ లిన ప్రేమ ప్రతి వాక్యం ఓ అందమైన కావ్యం..

రెండు ముల్లులు రాత గడియారంలో కొత్త పువ్వును సృష్టిస్తోన్న సమయం. హఠాత్తుగా తన ఊహలు వచ్చి గుండె కొమ్మపై వచ్చి వాలతాయ్..పగలు ఎక్కడొ నన్ను చూసి చిలిపిగా నవ్విన క్షణాలు .. క్యాప్చర్ చేయబ డిన ప్రోగ్రాంలా కంటి తెరపై మళ్ళీ కదలాడుతుంటాయి తన అస్పష్టపు మాటలు చెవిలో గుసగుసలాడుతుం టాయ్..

కళ్ళనిండా అల్లుకున్న ఆ స్మృతుల లతలతో నిద్దురే రాదు కిటికీ పక్కనో గుమ్మం ముందో ఇంకా తను ఇంటి పరిసరాల్లోనే తచ్చాడుతున్నట్టు అడుగుల సవ్వడి..

"ఏ చిరుగాలి కదలాడినా నీ చరణాల శృతి వింటిని".. బాలూ గొంతులో మాధుర్యం దృశ్య రూపం సంతరించు కుంటుంది. చేతులు కట్టుకున్న కిటికీ రెక్కలు విప్పి అలా ఎన్నిసార్లు చూస్తానో తన అలికిడైన ప్రతిసారి. రాత్రంతా ఇలా నాకళ్ళలో కలల్లొ తనే ఉంటే ఇక ఏం మెలకువొస్తుంది..

మార్నింగ్ వాక్ కోసం రోజూ తెల్ల వారు ఝామునే నిద్ర లేస్తా..గత కొద్ది రోజులుగా నాలో ఏదో మార్పు. తన ఊహల చెర ఎంతకూ వీడదు నా ఒంటరి గది ఇపుడొక ఓపెన్ జైలు నేను తన జ్ఞాపకాల ఖైదు..

టీవీ ఆన్ చేశా చానెళ్ళకు డ్రగ్స్ మత్తు వదలనట్టుంది ఇంకా అవే కథనాలు.. ఉప్పొంగుతున్న నాగావళి లోతట్టు ప్రాంత ప్రజల అవస్థలు..సంతోషించాలో విచారించాలో తెలియని సందిగ్ధం..


ఎలాగూ ఈరోజు ఆఫీస్‌కి సెలవే కదా కాలానికి సాహిత్య పరిమళం అద్దేందుకు లెక్కలు కడుతున్నా..కప్పు సము ద్రంలో కాఫీ నీళ్ళు నింపుకొని అప్పుడెప్పుడో పక్కన పెట్టు కున్న కుపిలి పద్మ అర్బన్ మ్యూజింగ్ నగరం పై వాన చదువుతుంటే హఠాత్తుగా తన జ్ఞాపకం ఇపుడు తనొస్తే ఎంత బావుండు..అనుకుంటుండగానే బయట ఏదో మార్పు తను రాబోతున్న సంకేతం.. కుండీల్లో క్రోటన్ మొక్కలు రోడ్డుపై చెట్ల కొమ్మలు స్థాయీ బేదం మరిచి హాయిగా తలలూపుతున్నాయ్ తమకంలో మునుగిపో యాయ్.. వాటికి అందిన ఆనంద సందేశం ఏంటో.. తెలుసుకోబోతుండగా..

కిటికీనెవరో బాదుతున్న చప్పుడు.. వెనక్కు నెట్టగానే ద్వార పాలకులుగా మారిన కిటికీ రెక్కలు..తన రాకకు స్వాగతం పలుకుతున్నాయ్..

వచ్చింది వచ్చేసింది..నన్ను అలరించే అద్భుతం.. ఎదురు చూస్తున్న క్షణం నా సుదీర్ఘ స్వప్నం ఇదిగో నా కనుల ముందు సాక్షాత్కారం..

నేనంటే ఎంత ప్రేమున్నా నాకు తనంటే మరెంత మోజున్నా ఇరువురి నధ్యా ఏదో సరిహద్దు రేఖ..అందుకే తను నా ఇంటివరకే కానీ లోనికి రాదు.. అయినా పాకిస్తాన్ నుండి పంజాబ్ కు కెన్యా నుండి టాలీ వుడ్ కు బంతుల్లా బరిసెల్లా గాల్లో ఎగిరొస్తున్న మాదక ద్రవ్యాల్లా.. ఇరువురి మధ్యా చూపుల మత్తు.. తనకూ నాకూ మధ్య కస్టంస్ చెక్ పోస్ట్ లా మా ఇంటి గేటు ఆ అక్రమ రవాణాకు ఏ అడ్డుకట్టా లేదు..రీళ్ళను పెనవేసుకున్న గమ్మత్తు చిత్రంలా ఘర్ బాహర్ దిల్ కే అందర్ ఉడ్తా ఉడ్తా ప్యార్... కొకైన్, హెరా యిన్ దం మారోదం.. ఆంక్షల కంచెలు పాతినా ఆకాం క్షలు అమాంతం ఎగిరొస్తాయ్..

కిటికీలోనుండే తనను తదేకంగా చూస్తున్నా తనూ అంతే బయట రోడ్డుపై నిలిచి చూస్తోంది.. మళ్ళీ అదే ప్రణయ సాహిత్యపు అస్పష్ట కవిత్వం వినాలి స్పష్టంగా తననే అడ గాలి అన్య భాషా కవిత్వాన్ని తర్జుమా చేసే దుబాసీవి నువ్వే కమ్మని.. నా హృదయ వేదికపై తన్మయంతో తను సాగిస్తున్న ఆనంద నర్తనం పూర్తయ్యే లోగా తనతో సెల్ఫీ దిగాలి.. ఉహూ చాలదు అది సరిపోదు.. ఎన్ని రోజులనుంచో వేచి ఉన్న నా తాపసి మనసు అంతటితో సంతృప్తి చెందదు.. తన చెంతకు తరలాలి తడవాలి దేహ చింతను తీర్చాలి.. అందుకోసం నేను నా ఒంటరి గది నుండి బయట పడాలి.. రెండు చేతులూ చాచి నా వాన ప్రేయ సిని కౌగిలించుకోవాలి.. వదల కుండా తనను ఒడిసి పట్టు కోవాలి..



–కంచర్ల శ్రీనివాస్,
9346611455)

మిరియాలతో మంచి ఆరోగ్యం

నెలకోసారి ఇంటిల్లపాదీ మిరియాల అన్నం తినండి.. మీకు అనారోగ్య సమస్యలే రావు..!మిరియాలలో పొటాషియం, మెగ్నీషియం, ఇనుము, విటమిన్ మరియు విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. ఇది చాలా ఘాటుగా ఉండటమే కాక అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మిరియాలు జీర్ణ క్రియ, దగ్గు మరియు సాధారణ జలుబు ఉపశమనంనకు సహాయపడుతుంది. ప్రతి రోజు నల్ల మిరియాలను తినే కోట్లాది మందికి, ఇది ఒక ఔషధ మసాలా అనే విషయం తెలియకపోవచ్చు. అంతేకాక మిరియాల్లో ఖనిజ కంటెంట్ మరియు యాంటీబయాటిక్ లక్షణాలు ఉంటాయి.

మిరియాల అన్నం ఇలా చేయాలి.

కావల్సినవి: పొడిపొడిగా ఉడికించిన అన్నం కప్పు, సెనగపప్పు అరకప్పు, మిరియాలపొడి రెండు చెంచాలు, పల్లీలు –అరకప్పు, పచ్చిమిర్చి ఆరు, తాలిం పు దినుసులు –ఒకటిన్నర చెంచా, కరవేపాకు రెబ్బలు రెండు, కొబ్బరి తురు ము నూనె అయిదు చెంచాలు, పసుపు చిటికెడు, ఉప్పు తగినంత.

తయారీ: అన్నాన్ని వెడల్పాటి పళ్లెంలోకి తీసుకుని చల్లార్చుకోవాలి. సెనగప ప్పులో కొద్దిగా ఉప్పు, పసుపూ వేసి మరీ మెత్తగా కాకుండా ఉడికించి పెట్టు కోవాలి. బాణలిలో నూనె వేడిచేసి తాలింపు గింజలు వేయించుకోవాలి. తర వాత పచ్చిమిర్చీ, కరివేపాకూ, పల్లీలూ వేయించాలి. ఇందులో ఉడికించిన సెనగపప్పూ, మరికొంచెం ఉప్పూ, మిరియాల పొడీ వేసుకునిబాగా వేయించి దింపేయాలి. ఈ మిశ్రమాన్ని అన్నంలో వేసి బాగా కలిపితే సరిపో తుంది.

మిరియాల అన్నంతో ప్రయోజనాలు

★ మిరియాలు జీర్ణ శక్తిని పెంచుతాయి. కొవ్వు పదార్థాలు జీర్ణమవటాన్ని పెంచుతాయి. దీంతో శరీరంలో ఉన్న కొవ్వు కరగ డమే కాకుండా మలినాలు అన్నీ బయటికిపోతాయి.

★ మిరియాలతో చేసిన వాటిలో ఒమేగా– ఫాటీ ఆసిడ్ లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో మంచి కొవ్వు పదార్థాల స్థాయిలను పెంచి, గుండె ఆరోగ్యాన్ని పెంచుతాయి.విశ్రాంతి చేకూర ుస్తుంది.

★ మిరియాల్లో విటమిన్ పుష్కలంగా ఉంటుంది. ఈ విటమిన్ వైరస్ మరియు బ్యాక్టీరియాతో పోరాడే సామర్థ్యాన్ని శరీర రోగ నిరోధక వ్యవస్థకు చేకూర్చటమేకాకుండా, జీవక్రియ సజావుగా, సాధారణ స్థాయిలో జరిగే విధంగా ప్రోత్సహిస్తుంది. ఆరోగ్యకర రోగ నిరోధక వ్యవస్థ మరియు జీవక్రియలు శరీరంలో కొవ్వు పదార్థాల నిల్వను నివారించి, బరువు తగ్గుటను ప్రోత్సహిస్తాయి.

★ రోజువారీ ఆహారంలో నల్ల మిరియాలను చేరిస్తే చర్మం మరియు జుట్టు మెరుగుదలకు సహాయపడుతుంది. జలుబు దగ్గు గొంతు గరగర ముక్కుదిబ్బడ జీర్ణశక్తిని పెంచటం గొంతును శుభ్రపరచటం కీళ్లనొప్పులు ఉబ్బసం కలరా మలేరియా ఇలా ఎన్నో వ్యాధులకు మిరియాలు ఔషధం లా ఉపయోగ పడతాయి.

★ మిరియాలను ఆహారంలో తీసుకుంటే హైడ్రోక్లో రిక్ ఆమ్లం స్రవించడం ద్వారా జీర్ణ ప్రక్రియను తేలిక చేస్తుంది. అలాగే ప్రేగు మరియు కడుపు సంబంధిం చిన వ్యాధుల నివారణలో సహాయపడుతుంది.

★ బాక్టీరియా కారణంగా వచ్చే వ్యాధుల చికిత్సలో నల్ల మిరియాలు సహాయపడతాయి. మలబద్ధకం, అ తి సా ం ం



వ ు రియ ు ఉదర సంబంధిత వ్యాధుల చికిత్సలో నల్ల మిరియాల యొక్క ప్రభావం ఉందని గుర్తిం చారు.

★ మిరియాలు ఫ్రీ రాడికల్ ని శుద్ధి చేయడం ద్వారా క్యాన్సర్ చికిత్సలో సహాయ ఎడుతుంది. అంతేకాక క్యాన్సర్ యొక్క కొన్ని రకాల కార్యకలాపాల ఉధృతిని తగ్గిస్తుంది. చర్మ క్యాన్సర్ నివారణలో కూడా సహాయపడుతుంది.

★ మిరియాలు జీవక్రియను పెంచటానికి సహాయపడి, అవసరంలేని కేలరీలను కరిగించి బొడ్డు కొవ్వును తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే మిరియాలు స్థూలకాయంనకు వ్యతి రేకంగా చాలా సమర్ధవంతంగా పనిచేస్తుంది. ప్రతి రోజు ఆహారంలో నల్ల మిరి యాలను చేర్చుకుంటే కడుపు సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహా యపడుతుంది.

★ మిరియాలు ఒక యాంటీ డిప్రెసెంట్ గా పనిచేస్తుంది. మిరియాలలో ఉండే పెపైన్ యాంటీ డిప్రెసెంట్‌గా పనిచేసి నాడీ వ్యవస్థ ఉద్దీపనకు సహాయపడు తుంది. దాని పలితంగా అభిజ్ఞతా సామర్థ్యం పెరుగుతుంది.

★ మిరియాలలో యాంటి ఆక్సిడెంట్ సమృద్ధిగా ఉండుట వలన లైన్స్,ముడతలు,నల్లని మచ్చులు, అకాల వృద్ధాప్య చిహ్నాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి చర్మాన్ని రక్షిస్తుంది. రోజువారీ ఆహారంలో నల్ల మిరియాలను చేర్చటం ద్వారా చర్మంపై అద్భుతమెన ప్రభావాన్ని చూడవచ్చు...



సూర్య బుడత

రంగులు వేయండి



దారిని చూపండి

Genesis 8





Once Noah, his family and all the animals were safe inside the ark, it began to rain. It rained and rained for forty days until the earth was completely flooded. But everyone in the ark was safe.

Draw a path to help the bear find its way back to its mate.

చుక్కలు కలపండి

పిల్లలూ ఈ అంకెలను కలపండి చూద్దాం






CALCITE
CRUST
FLINT
HALITE
IGNEOUS
ROCK
METAMORPHIC
SANDSTONE
SULFUR
CLAY
DIAMOND
FOSSIL
HARDNESS
SCALE
LAVA
MINERAL
SEDIMENTARY
TALC
COPPER
DINOSAURS
GEOLOGY
HORNBLENDE
LIMESTONE
OBSIDIAN
SHALE
CORE
EROSION
GRANITE
MAGMA
QUARTZ

SLATE
APE
MAN
SIX
TOAD
WAX


తేడాలు గుర్తించండి



Name:________________ Date:________

eye

pony

yoyo

panda

arrow

parrot


v	a	r	r	o	w
y	o	y	o	y	l
n	k	d	e	y	e
o	n	p	t	a	t
p	a	r	r	o	t
p	a	n	d	a	s

ఇతరులు మనల్ని ఎలా గౌరవించాలని కోరుకుంటామో, ఇతరుల్ని మనం అలాగే గౌరవించాలి - షేక్స్పియర్

వాత్సాయన

వేళ కాని వేళ



కాలానికి, కామానికి దగ్గరి సంబంధం ఉంది. అకాల కామం అనర్థాలు తెచ్చిపెడుతుంది. సకాంలో జరగవలసిన పనులను అడ్డుకుంటుంది. నిజానికి కామం కాలాతీతమైనది. కానీ వేళకాని వేళ కామానికి దాసులై నాశనమైన వారి కథలు పురాణాల్లో ఎన్నో ఉన్నాయి.

దాండక్యుడు ఒక రాజు. అతడిది భోజ వంశం. అతి కాముకుడు. అందమైన స్త్రీ తారసపడితే ఆమెను అనుభవించే వరకూ స్థిమితంగా ఉండలేని తత్వం దాండ్యకుడిది. ఒకరోజు వేటాడేందుకు అడవికి వెళ్ళాడు. అక్కడో ఆశ్రమం కనిపించింది. అది భార్గవ మహర్షిది. అప్పటికే బాగా అలసి ఉన్న దాండక్యుడు సేదతీరడం కోసం ఆశ్రమంలోకి అడుగుపెట్టాడు. లోపల మహర్షి లేడు. ఆయన కూతురు ఉంది. చిన్న వయస్సు. చూడచక్కగా ఉంది. పెళ్ళీడుకు అప్పుడప్పుడే ప్రవేశిస్తున్నట్లుంది. ఒళ్ళంతా అదోలాంటి కాంతి, ఆ మునికన్యను చూడగానే దాండక్యుడికి మతిపోయింది.

కామేచ్ఛ ఎగచిమ్మింది. ఉన్నఫళాన ఆమెను బలవంతంగా ఎత్తిపట్టుకుని తన రథంపైన ఎక్కించుకుని వెళ్ళిపోయాడు. దర్భలు, సమిధల కోసం వెళ్ళిన భార్గవ మహర్షి కొంతసేపటికి ఆశ్రమానికి చేరుకున్నాడు. కుమార్తె కనిపించలేదు. పరిసరాలు వెదికాడు. ప్రయో జనం లేదు. చివరికి దివ్యదఎష్టి సారించాడు. విషయం అర్థమైంది. ఆగ్రహోదగ్రుడయ్యాడు. బంధుమిత్ర సపరివార సమేతంగా నశించిపొమ్మని దాండక్యుడిని శపించాడు. అలా దాండక్యుడు అంతరించిపోయిన ప్రదేశమే ఇప్పటి దండకారణ్యం. ఇక అహల్య, ఇంద్రుల ఎపిసోడ్ అందరికీ తెలిసిందే.

అహల్య.. గౌతమ మహర్షి భార్య. పురుషులను దాసోహం చేయించే అందం ఆవిడది. దేవతలకు ప్రభు వైన ఇంద్రుడు సైతం ఆ అందం మాయలో పడ్డాడు. ఆమెను కామిం చాడు. మహర్షి లేని సమయం కనిపెట్టి ఆశ్రమంలో ప్రవేశించి అహల్యను అనుభవించాడు. ఆ క్రీడ అలా సాగుతుండగానే గౌతముడు ఆశ్రమానికి తిరిగి వచ్చాడు. స్త్రీ తనను సంతఎప్తి పెట్టిన పురుషుడికి ప్రాణం ఇస్తుంది. ప్రాణాపాయం నుంచి కాపాడు తుంది. అహల్య అలాగే చేసింది. భర్త కంట పడకుండా ఇంద్రుణ్ణి తన గర్భంలో దాచే సింది. అదే సమయంలో గౌతముడికి ఎక్కడి నుంచో పిలుపు వచ్చింది.

భార్యను కూడా వెంటబెట్టుకుని అక్కడికి వెళ్ళాడు. గౌతముడిని ఆహ్వానించిన వ్యక్తి సామాన్యుడు కాడు. అహల్యను చూడగానే దివ్యదఎష్టితో అసలు విషయం తెలుసుకున్నాడు. లెక్క ప్రకారం మూడు ఆసనాలు సిద్ధం చేశాడు. రెండు చాలు కదా. మూడోది ఎవరికి అని గౌతముడికి సందేహం కలిగి యోగ దఎష్టితో చూశాడు. అహల్య రహస్యం బయటపడింది. ఓహో.. ఈ పెద్ద మనిషి ఇంద్రుడి కోసం మూడో ఆసనం వేశాడా అని అనుకున్నాడు. ఇంద్రుని పై పట్టరాని కోపం వచ్చింది. సహస్ర భగడవుకమ్ము అని శపించాడు. కామాంధుడైన పర వురు షుని భార్యను రమించినందుకు ఒళ్ళంతా స్త్రీ జననాంగాలై ఇంద్రుడు దురవస్థ పొందాడు.

పురాణాల్లో ఇలాంటి కేసులు లెక్కలేనన్ని. సీతను చెరబట్టిన రావణాసురుడు, ద్రౌపదిని బలాత్కరించిన కీచకుడు సర్వనాశమైపోయారు. కామం వల్ల ముప్పు తప్పదు. కాబట్టి కామశాస్త్రం చదవసరం లేదు అని మనకో ఆలోచన రావచ్చు. ఎందుకొచ్చిన పీకులాట. మనసుని అదుపులో పెట్టుకుంటే సరి అని కూడా అనిపించవచ్చు. అదుపులో పెట్టుకోవడం మంచి పద్ధతే కానీ అసలు కామ శాస్త్రమే అక్కర్లేదు అనుకోవడం మాత్రం పొరపాటని వాత్స్యాయనుడు అంటున్నాడు. దేహానికి తిండి, నిద్ర ఎలాగో మైథునం అలాగ.

ఆరోగ్యానికి, సంభోగానికి అవినాభావ సంబంధం ఉంది. రెండోది నెరవేరితేనే మొదటిది కుదుటపడుతుంది. కామ వాంఛను అణచిపెట్టుకోవడం వల్ల మతిభ్రమించే ప్రమాదం ఉంది. అలాగని పరాయి స్త్రీలను యథేచ్ఛగా రమించమని కాదు. వావివరుసలు చూసుకుంటూ కామ సమయం పాటిస్తూ ముందుకు పొమ్మని చెబుతున్నాడు వాత్స్యాయనుడు. ఇంతవరకు బాగానే ఉంది. కామేచ్ఛ కలుగుతుంది. అందుబాటులో ఉన్న స్త్రీని రమిస్తే అక్కడితో సరి. ఇక కామశాస్త్రం ఎందుకు? దీన్ని చదవకపోతే పురుషుడు స్త్రీని సంభోగించలేడా? గలడు? కానీ అది గుడ్డెద్దు చేలో పడ్డట్టే అవుతుంది. శాస్త్రం శక్తివంతమైనది. అందుకే ఆ శాస్త్రం కూడా తెలుసుకోవాలి.


క్రైం స్టోరీ

మహానగరంలో మాయగాళ్లు

ఉద్యోగం ఇస్తాం అని ఎక్కడ ప్రకట చూసినా పరుగెత్తే నిరుద్యోగుల బలహీనతే వారికి పెట్టుబడి. అమ్మాయ్యలకు ఆశపడి, ధృవపత్రాలు సరిగ్గా చూడకుండా బ్యాంకుల్లో ఖాతాలు ఇచ్చే అధికారల స్వార్థం వారి అక్రమ సంపాదనకు రాచబాట. ఓ రైతు పంటరుణాల కోసం వెళితే సవాలక్ష సందేహాలు, ఎక్కడలేని నిబంధనలు గుర్తుకు వచ్చి, ఆపత్రం కాలి, ఇది కావాలంటూ తిప్పే బ్యాంకు అధికారలే వారికి కల్పతరువులు. మనిషి బలహీనతను వాడుకోవడమే మోసగాళ్లకు తెలిసిన పని.. అదే జరిగింది రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలో..అయితే నకిలీ కంపెనీల ద్వారా నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకున్న నలుగురు మాయగాళ్లు, చివరకు పోలీసుల చేతికి చిక్కి కటకటాలు లెక్కిస్తున్న ఘనట భాగ్యనగరంలో వెలుగు చూసింది. అంతే కాదు నలుగురు మోసగాళ్ల ముఠా.. వారు బ్యాంకులను బురిడీ కొట్టించిన అంశం పోలీసులను నివ్వెరపోయేట్టు చేసింది.

వివరాల్లోకి వెళితే... ఉద్యోగాల పేరుతో ఇటు నిరుద్యోగులను.. నకిలీ సాఫ్ట్‌వేర్ కంపెనీలను సృష్టించి.. వాటిలో లేని ఉద్యోగులకు జీతాల ఖాతాలు క్రియేట్ చేసి ..క్రెడిట్, డెబిట్ కార్డులను తీసుకొని అటు బ్యాంకులను మోసం చేస్తున్న ముఠా గుట్టును రాచకొండ ఎస్ఓటీ పోలీసులు రట్టుచేశారు. మల్కాజ్‌గిరి డీసీపీ ఉమామహేశ్వరశర్మ, ఏసీపీ గోనె సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లాకు చెందిన పోతిరెడ్డి చంద్రశేఖర్‌రెడ, ఒడిశాకు చెందిన నక్కింటి సుభాష్‌కుమార్, యాదగని బాలాజీ, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన షేక్ కాగితాల హబీబ్ నగరంలో వివిధ ప్రాంతాల్లో ఉంటున్నారు. వీరికి తేలిగ్గా డబ్బులు సంపాధించాలనే లక్ష్యంతో ముఠాగా ఏర్పడి మోసాలకు తెగపడ్డారు. వీరు రామంతాపూర్, పంజాగుట్ట ప్రాంతాల్లో మూడు నకిలీ కంపెనీలను ఏర్పాటు చేశారు. వాటి ఎం/ఎస్.జీవాక్స్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, ఎం/ఎస్ స్టనుం ఐటీ సొల్యూషన్స్, ఎం/ఎస్ హప్‌టిక్ సొల్యూషన్స్ అనే నకిలీ కంపెనీలను సృష్టించారు. కంపెనీల్లో ఉద్యోగాలిస్తామంటూ ప్రకటనలు ఇచ్చి నిరుద్యోగులను ఆకర్శించారు. ఒక్కొక్క నిరుద్యోగి నుంచి 50 వేల రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. వాళ్ల నుంచి గుర్తింపు కార్డులు, జీతం కోసం బ్యాంకు అకౌంట్ల నిమిత్తం ఫొటోలు, ఆధార్, ఇతర ధ్రువపత్రాలను తీసుకున్నారు. ఆ వివరాలతో బ్యాంకుల్లో ఖాతాలను తెరిచి జీతాలను కూడా వేస్తున్నారు. అదే సమయంలో కంపెనీ జీతం స్లిప్‌లను, బ్యాంకు ఖాతాలను చూపిస్తూ ఇతర బ్యాంకుల నుంచి డెబిట్, క్రెడిట్ కార్డులను తీసుకున్నారు. ఇప్పటివరకు ఏడెనిమిది బ్యాంకుల నుంచి సుమారు 50 లక్షల రూపాయలు వరకు తీసుకున్నారు. నిరుద్యోగుల నుంచి ఒక్కొక్కరి నుంచి ఉద్యోగానికి 50 వేల రూపాయల చొప్పున, కంపెనీలలో పనిచేసినట్లు అనుభవపత్రాలకు ఒకదానికి 25 వేల రూపాయల చొప్పున వసూలు చేశారు.ఇలా సూమారు 200మంది నిరుద్యోగులను నిలువునా దోచుకున్నారు. ఇంత తతంగం నడిపించేందుకు.. ఈ నలుగురు తమ పేర్లను మార్చిమార్చి వివిధ బ్యాంకుల్లో పలు కార్డులను పొందారు. పోతిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బీటెక్ చదివాడు. తన పేరును విశాల్‌సింగ్, చంద్రశేఖర్‌రెడ్డిగాను... నక్కంటి సుభాష్‌కుమార్ అలియాస్ అజయ్‌కృష్ణ పచూరి, చల్ల కృష్ణవర్మగా... యాదగని బాలాజీ అలియాస్ వై..బాలాజీ, బండి హరీష్, కృష్ణతేజ, వాసిరెడ్డి, రాఘవేందగ్రా, కాగితాల హబీబ్ అలియాస్ షేక్ కాగితాల హబీబ్ పేర్లతో వివిధ బ్యాంకుల నుంచి క్రెడిట్, డెబిట్ కార్డులను పొందారు. చాలా తెలివిగా జనాలను మోసం చేసిన ఈ మాయగాళ్లు చట్టం నుంచి మాత్రం తప్పించుకోలేక పోయారు.ఉద్యోగం ఇస్తామని చెప్పారు కాని ఉద్యోగం లేదు. కంపెనీ అడ్రస్ ఇచ్చారు కాని అక్కడకు వెళితే కంపెనీ ఉండదు. ఉద్యోగం వస్తుందన్న ఆశతో దాదాపు 75 వేల రూపాయలు వారికి ఇచ్చిన నిరుద్యోగులు, క్రెడిట్ కార్డు వాడడం తప్ప, తిరిగిచెల్లించక పోవడంతో బ్యాంక్ అధికారులు తాము మోసపోయామని గుర్తించడానికి పెద్దగా సయం పట్టలేదు. దీంతో ఈ ముఠా చేతిలో మోసపోయిన నిరుద్యోగులు, బ్యాంకు అధికారులు నేరేడ్‌మెట్, ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన రాచకొండ ఎస్ఓటీ పోలీసులు ఈ ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వీరినుంచి 5 లక్షల రూపాయల నగదు, 50 డెబిట్, క్రెడిట్ కార్డులు, నకిలీ గుర్తింపు కార్డులు, పాన్, ఓటరు కార్డులు, చెక్‌బుక్స్, 6 సెల్ ఫోన్‌లు , 2 లాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు.

పెడతామంటే ఆశ..కొడతామంటే బాధ.. ఇది మనిషి నైజం.. ఉద్యోగం ఇస్తామంటే ఎంతటి వ్యయప్రయాసలకైనా ఓర్చుకోవడం.. అందుకోసం ఎంత లంచే ఇచ్చేందుకైనా సిద్దపడే నిరుద్యోగం.. మాయగాళ్లకు పెట్టుబడిగా మారింది. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకున్నా..మాయగాళ్లకు మాత్రం అక్రమంగా సంపాదన తెచ్చి పెట్టింది. అందుకే ఈ కేసు ఛేదించిన పోలీసులు నగదు తీసుకుని ఉద్యోగాలిస్తాం అనేవారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. ఇలాంటి ముఠాలతో జీవితాలను, సమయాన్ని, నగదును వృథా చేసుకోవద్దని సూచించారు. మనిషికి ఆశ ఉండాలి కాని అత్యాశ ఉండకూడదు. లంచం ఇచ్చి ఉద్యోగం కొంటున్నామంటే, మనకంటే ప్రతిభ ఉన్నవారి కడుపు కొడుతున్నామనే కదా అర్థం. అందుకే కష్టపడి, మన నైపుణ్యంతో ఉద్యోగం సంపాధించాలే కాని, ఇలా మనీ ఇచ్చి ఉద్యోగాలు పొందాలను కోవడం నిజంగా నేరం. ఆనేరానికి శిక్ష మాయగాళ్ల చేతిలో మోస పోవడం. ఈ విషయంలో యువత చాలా అప్రమత్తంగా ఉండాలి.ఎవరైనా మనీ ఇస్తే ఉద్యోగం ఇస్తామని చెబితే వెంటనే పోలీసలకు ఫిర్యాదు చేయాలి.లేదంటే ఇలా మాయగాళ్ల చేతిలో మోస పోక తప్పదు. తస్మాత్ జాగ్రత్త!



జాతకం

విబూది అంటే పవిత్ర భస్మం. ఇది ఐశ్వర్యకారకం. పాపాలను నశింపజేస్తుంది. చెట్టంత మనిషే కాదు. చెట్టు కాలినా చివరికి మిగిలేది మాత్రం భస్మమే. అయితే ఏ బూడిద అయినా విబూదేనా అంటే కానే కాదని చెప్పాలి. సాధారణంగా గోమయ భస్మాన్నే విబూదిగా చెప్తారు. ఆవు పేడను సేకరించి పిడకలు లేదా ఉండలుగా చేసి వాటిని ఆరబెడతారు. ఆ పేడలో దాదావు 16 రకాల ఔషధగుణాలున్న ఆకులుంటాయి.

ఈ పిడకల్ని ధాన్యపు పొట్టులోకానీ గడ్డితో కానీ అరలు అరలుగా పేర్చి మాసశివ రాత్రి రోజున వేదమంత్రోచ్ఛారణ మధ్య కాల్చుతారు. ఈ పద్ధతిని విరజాహోమం అంటారు. గుణాలు శరీరానికి మేలు చేస్తాయి అంటారు. పద్ధతి ప్రకారం ఉంగరపు వేలు, బొటనవేళ్లతో విబూదిని తీసుకుని కనుబొమల మధ్య, గొంతు మీద, ఛాతిమీద ఎక్కువగా ధరిస్తారు. విబూది

విబూధిని ఎలా తయారు చేస్తారో తెలుసా?

కాలాక వాటిని తడిపి ఆరబెడతారు. దీన్ని దిమ్మలుగా చేసి.. విబూదిపండ్లుగా భక్తులకు అందజేస్తారు. విబూదిని ఎక్కువగా తమిళనాడు, కర్ణాటకల్లోని ఆలయాల్లో ఉపయోగిస్తారు. విబూదిని గుడుల్లో అనుసంధానమై వుండే గోశాలల్లో తయారుచేస్తుంటారు.

అలాగే రకరకాల ఔషధమొక్కల్ని వాడి చేసే హోమాల నుంచి కూడా విబూదిని సేకరిస్తారు. హోమ భస్మంలో ఆవుపేడతో పాటు 108 మూలికలు, సుగంధ ద్రవ్యాలు, ఆవు నెయ్యి వుంటాయి. ఇవి అహాన్ని, కోరికలను అగ్నికి ఆహుతి చేశామన్న దానికి గుర్తుగా సాధువులు ధరిస్తుంటారు. విబూదిని ధరిస్తే.. అందులోని ఔషధ ధారణతో ఆధ్యాత్మిక భావన పెరగడంతో పాటు అనారోగ్యాల నుంచి శరీరాన్ని కాపాడుకోవచ్చునని ఆధ్యాత్మిక పండితులు సూచిస్తున్నారు.

విసురుకుంటుంటారు. అది కూడా దరిద్రాన్ని తెచ్చిపెడుతుంది. అలా చేయకూడదు. ఇంకొందరు అన్నం తింటూనే మధ్యలో చేతికి అంటిన అన్నాన్ని వదిలించుకునేందుకు అరచేతిని కంచానికి గీకుతుంటారు, అది దరిద్రానికి హేతువు.

అంతేకాదు భోజనం చేసిన కంచంలోనే చేతిని కడిగేసుకోవడం, దరిద్రానికే హేతువు. భోజనం చేసేటపుడు నీళ్ల గ్లాసును కుడిచేతి వైపు పెట్టుకోరాదు.



భోజనం చాలామంది ఇష్టం వచ్చినట్లు తింటుంటారు. కొంత మంది నిలబడి తింటారు. మరికొంత మంది కుర్చీల్లో కూర్చుని టీవీ చూస్తూ భోజనం చేస్తుంటారు. ఐతే భోజనం చేసే కంచం ఛాతీ పైగాని కంటే ఎత్తుగా పెట్టుకుని తినరాదు. అలాగే కొంతమంది అన్నాన్ని, కూరను లేదా పెరుగుని కలువుకుని గట్టిగా పిసికేస్తుంటారు. అది చేతి వేళ్ల మధ్య నుంచి బయటకు వస్తుంటుంది. అలా కలిపి తినడం కూడా దరిద్రానికి హేతువు.

అన్నాన్ని అరచేయి మొత్తం తగిలేలా కాకుండా, అలాగని మునివేళ్లతోనూ కాకుండా మధ్యస్థంగా చేయిని పెట్టి చక్కగా భోజనం చేయాలి. కొందరు అన్న ముద్దలను బరాణీలు విసురుకున్నట్లు నోట్లోకి

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....
పుట్టిన తేదీ : ....
పుట్టిన సమయం : ....
పుట్టిన ఊరు (మండలం) : ....
ప్రశ్న : ....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

23-7-2017 నుండి 29-7-2017 రాశిఫలం



మేషం:Aries(అశ్విని, భరణి, కృత్తిక - 1) : వృత్తుల వారి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ఉద్యోగస్తులకు కోరుకున్న చోటికి బదిలీ, ప్రమోషన్ వంటి శుభపరిణామాలు ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధన సహాయం లేక ఇతరాత్రా సాయం అర్థిస్తారు. ఏజెంట్లు, బ్రోకర్ల విషయంలో జాగ్రత్త అవసరం. నిరుద్యోగుల ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.



వృషభం:Taurus (కృత్తిక - 2,3,4, రోహిణి, మృగశిర - 1,2): జీవితభాగస్వామికి అన్ని విషయాలు తెలియజేయండి. దూర ప్రయాణాలలో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. సంతానం పైచదువుల కోసం చేసే యత్నం ఫలిస్తుంది. స్త్రీల ప్రతిభకు తగిన అవకాశం లభిస్తుంది. ఉద్యోగ బాధ్యతల్లో ఏకాగ్రత అవసరం. చిన్ననాటి పరిచయస్తులను కలుసుకుంటారు.



మిధునం: Gemini (మృగశిర -3,4 గృహంలో చేయదలచిన మార్పులు వాయిదాపడతాయి. స్త్రీల ఆరోగ్యం మందగిస్తుంది. అవివాహితులకు అనుకున్న సంబంధాలు నిశ్చయం కావడంతో వారితో పలు ఆలోచనలు చోటుచేసుకుంటాయి. స్థిరాస్తి క్రయవిక్రయాలకు సంబంధించిన వ్యవహారాలలో మెళకువ అవసరం. విదేశీయానం కోసం చేసే యత్నాలు అనుకూలిస్తాయి.



కర్కాటకం: Cancer(పునర్వసు -4, చేపట్టిన పనులు అర్ధాంతరంగా ముగిస్తారు. బ్యాంకింగ్ వ్యవహారాల్లో మెలకువ వహించండి. ద్విచక్రవాహనంపై దూర ప్రయాణాలు మంచిదికాదని గమనించండి. ఆలయాలను సందర్శిస్తారు. వ్యాపారాల్లో నష్టాలను పూడ్చుకుంటారు. మీ ఉన్నతిని చూసి అసూయపడేవారు అధికమవుతున్నారని గమనించండి.



సింహం:Leo (మఖ, పుబ్బ, ఉత్తర -1) ఓర్పు, నేర్పులతో మీరు అనుకున్నది సాధిస్తారు. రావలసిన మొండి బాకీలు సైతం వసూలు కాగలవు. స్త్రీలకు బంధువర్గాల నుంచి ఆహ్వానాలు అందుతాయి. కుటుంబీకులతో అవగాహనా లోపిస్తుంది. ద్విచక్రవాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు అని గమనించండి. వ్యాపారాల్లో నష్టాలను పూడ్చుకుంటారు.



కన్య: Virgo (ఉత్తర - 2,3,4, హస్త, చిత్త -1,2) నిర్మాణ పనులలో పెరిగిన వ్యయం, జాప్యం ఆందోళన కలిగిస్తాయి. దైవకార్యాల్లో పాల్గొంటారు. పాత వస్తువులను కొని సమస్యలు తెచ్చుకోకండి. మీ ఉన్నతిని చూసి అసూయపడేవారు అధికమవుతున్నారని గమనించండి. ఉపాధ్యాయులకు చికాకులు తలెత్తుతాయి. ఏ యత్నం కలిసిరాకపోవడంతో ఒకింత నిరుత్సాహం తప్పదు.



తుల: Libra (చిత్త -3,4, స్వాతి, విశాఖ -1,2,3) ఆర్థికస్థితి మెరుగుపడుతుంది. ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. విద్యార్థులకు ఒత్తిడి, ఆందోళనలు తప్పవు. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు చేపడుతారు. నూతన పెట్టుబడులు, లీజు, ఏజెన్సీలకు అనుకూలం. చేతివృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. గృహ నిర్మాణాలు, మరమ్మతులు చేపడుతారు.



వృశ్చికం: Scorpio (విశాఖ -4 అనూరాధ, జ్యేష్ఠ) రుణ ప్రయత్నాలలో ఆటంకాలు తొలగిపోతాయి. ప్రేమ వ్యవహారాల్లో లౌక్యంగా వ్యవహరించవలసి ఉంటుంది. స్త్రీలు విదేశీ వస్తువుల పట్ల ఆసక్తి చూపుతారు. ప్రయాణాలలో ఇబ్బందులు తప్పవు. ప్రింటింగ్, స్టేషనరీ రంగాల వారికి సదావకాశాలు లభిస్తాయి. విద్యా సంస్థలలోని వారికి అనుకూలంగా ఉండగలదు.



ధనుస్సు: Sagittarius (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ -1) బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. విదేశీయానం, రుణయత్నాల్లో చికాకులు తప్పవు. వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులను ఎదుర్కొంటారు. సంఘంలో మీ మాటకు మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది.



మకరం: Capricorn (ఉత్తరాషాఢ -2,3,4, శ్రవణం, ధనిష్ఠ -1,2): ఉద్యోగస్తులు పైఅధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. దూర ప్రయాణాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. గొప్పగొప్ప ఆలోచనలు, ఆశయాలు స్ఫురిస్తాయి. లీజు, ఏజెన్సీలు, నూతన టెండర్లు అనుకూలిస్తాయి. మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి.



కుంభం:Aquarius (ధనిష్ఠ-3,4, శతభిష, పూర్వాభాద్ర- 1,2,3 ఆర్థికంగా ఎదగటానికి మీరు చేసే యత్నాలు ఒక కొలిక్కివస్తాయి. విద్యార్థుల మొండి వైఖరి ఉపాధ్యాయులకు చికాకు కలిగిస్తుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశాలు లభిస్తాయి. వ్యాపారాభివృద్ధికి చేయుకవిషిలో గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులు అధికారులతో సంభాషించునపుడు మెళకువ అవసరం.



మీనం:Pisces (పూర్వాభాద్ర -4, వృత్తి, వ్యాపారుల మధ్య నూతన పరిచయాలు లాభిస్తాయి. పింఛన్, భీమా పనులు పూర్తవుతాయి. ఆధ్యాత్మిక ధోరణి నెలకొంటుంది. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. స్త్రీలు కలుపుగోలుగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. విదేశీయానం కోసం చేసే యత్నాలు మందకొడిగా సాగుతాయి.

నిద్రపోయి కలగన్నాను బ్రతుకంతా సుందరమని. మేలుకొని కనుగొన్నాను బ్రతుకు పెద్ద బాధ్యత అని. -గోథె

ఆలయం

